http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

ఆదివారం 2 మార్చి 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

# అక్రమ సరఫరాపై ఉక్కుపాదం



- కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలం: సీఎం రేవంత్
- నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీ ఎండీసీ ద్వారానే సరఫరా చేయాలి
- నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోంది.

హైదరాబాద్

కఠినమైన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని సీఎం రేవంత్ ఆదేశించారు. గనుల శాఖపై శనివారం జరిపిన సమీక్షలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్‌తో పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే పనులకు టీజీఎండీసీ నుంచే ఇసుక సరఫరా చేసేలా చూడాల్సిన బాధ్యత అధికారులదే. పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టే నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీ ఎండీసీ ద్వారానే సరఫరా చేయాలి. హైదరాబాద్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోంది. తక్కువ మొత్తంలో ఇసుక అవసరమైన వారు కొనుగోలు చేసేలా నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలి' అని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. ఇక గనుల శాఖ పరిధిలోని వివిధ ఖనిజాల క్వారీలకు గతంలో విధించిన జరిమానాలు, వాటి వసూళ్లపైనా సీఎం అధికారులను ప్రశ్నించారు.దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మైనర్ ఖనిజాల బ్లాక్‌ల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలన్నారు.



## కేసీఆర్ అప్పు చేసి సంపద సృష్టించి ప్రజలకు పంచారు

- బ్యాగులు మోయవద్ద కాంగ్రెస్ ఇంఛార్జ్ అనడం పెద్ద జోక్
- కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ చరిత్ర అంతా బ్యాగులు మోయడమే
- ఒక్క ఏడాదిలోనే లక్షా 50 వేల కోట్ల రూపాయల అప్పు చేసి రేవంత్ ఏం చేసిండు?
- తెలంగాణను దోచుకుని రాహుల్ గాంధీ అకౌంట్‌లో డబ్బులు వేస్తున్నారు.
- కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయితేనే తెలంగాణ నిలుస్తుంది. గెలుస్తుంది

హైదరాబాద్

చేవెళ్ల నియోజకవర్గం మాజీ ఎంపిపి గోవర్ధన్ రెడ్డితో సహా పలువరు సర్పంచ్ లు 500 మంది బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్ఎస్ లో చేరారు. వారిని మాజీ మంత్రి కేటీఆర్ పార్టీలోకి ఆహ్వానించారు. కేటీఆర్ మాట్లాడుతూ బ్యాగులు మోసి ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డిని పక్కన పెట్టుకొని బ్యాగులు - మిగతా3లో

## 12 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు.?

12వ తేదీన ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు

15వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టనున్నట్లు తెలిసింది.

# రేవంత్ రెడ్డి, కేసీఆర్ పాత మిత్రులు

- కేంద్రం తెలంగాణకు 10 లక్ష కోట్లు ఇచ్చింది
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- రేవంత్ రెడ్డి మీద కోపంతో తెలంగాణ అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటాం
- గత వారం రోజులుగా బీజేపీపైనా, వ్యక్తిగతంగా తనపైనా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతోంది
- అభయ హస్తం పేరుతో ఆరు గ్యారంటీలు, హామీలు ఇచ్చి విస్మరించింది



హైదరాబాద్

ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతుండటంతో, దానిని కప్పిపుచ్చుకునేం దుకే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనపై విమర్శలు చేస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. కేంద్రం గత పదేళ్లలో తెలంగాణకు పది లక్షల కోట్లు ఇచ్చిందని, రేవంత్ రెడ్డి మీద కోపంతో తెలంగాణ అభివృద్ధిని ఎందుకు అడ్డుకుంటామని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి తనపై చేసిన విమర్శలను తిప్పికొట్టారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత వారం రోజులుగా బీజేపీపైనా, వ్యక్తిగతంగా తనపైనా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తెలంగాణకు ప్రాజెక్టులు, నిధుల కేటాయింపును అడ్డుకుంటు న్నానని తనపైన చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14 నెలలు అవుతోందని, అభయ హస్తం పేరుతో ఆరు గ్యారంటీలు, హామీలు ఇచ్చి విస్మరించిందని - మిగతా3లో



## స్థానికంకోసం ఎలుగెత్తి చాటాలి

- భారతీయ ఉత్పత్తులు విదేశాలకు వెళుతున్నాయి
- ప్రచారోద్యమం సత్ఫలితాలు సాధిస్తోంది
- 'ప్రపంచం 21వశతాబ్దపు భారత్‌ను ఆసక్తితో పరికిస్తున్నది
- ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు



## మణిపూర్ సంక్షోభం..

- జనసంచారంపై ఉన్న ఆంక్షలను ఎత్తేయాలని..
- మార్చి 8వ తేదీ నుంచి ఆ రాష్ట్రంలో సాధారణ స్థితి నెలకొల్పాల్సిందే
- మార్చి 8వ తేదీ నుంచి మణిపూర్ లో అన్ని రోడ్లపై ప్రజలు స్వేచ్ఛగా తిరగాలి
- ఎవరైనా జనసంచారానికి ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు
- హోం శాఖ మంత్రి అమిత్ షా



## ఢిల్లీలో కాలుష్య నియంత్రణకు చర్యలు

- ఆ వాహనాలకు ఇంధనం బంద్..!
- కాలుష్య నియంత్రణకు ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయాలు
- పర్యావరణ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సా.
- పాత వాహనాలపై ఆంక్షలు, స్మోగ్ నిరోధక చర్యలు తప్పనిసరి




- టన్నెల్‌లో సహాయక చర్యల్లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించలేదు
- రేపు (ఆదివారం) రాత్రి వరకు నలుగురి ఆచూకీ దొరుకుతుంది
- మిగిలిన వారి ఆచూకీకి మరింత సమయం పడుతుంది

దోమలపెంట

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంపై కీలక అప్డేట్ వచ్చేసింది. సొరంగం ప్రమాదంలో చిక్కుకుపోయిన ఎనిమిది మంది మృతి చెందినట్లు మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రకటించారు. ఈరోజు ఉదయం టన్నెల్ ప్రమాదస్థల ప్రాంతానికి మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి జూపల్లి కృష్ణారావు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి చేరుకుని అక్కడి సహాయక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. టన్నెల్‌లో సహాయక చర్యల్లో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించలేదని తెలిపారు. రేపు (ఆదివారం) రాత్రి వరకు నలుగురి ఆచూకీ దొరుకుతుందన్నారు. మిగిలిన వారి ఆచూకీకి - మిగతా3లో

# ఇలా చేస్తే ఇండియా నంబర్ 1 ప్రపంచ బ్యాంకు ఏం చెప్పిందంటే..

ఇండియా ధనిక దేశంగా మారాలంటే ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందాలి. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం, 2047 నాటికి అధిక ఆదాయ దేశంగా మారాలంటే భారత్ ప్రతి ఏడాది సగటున 7.8శాతం వృద్ధిని సాధించాలి. ప్రస్తుతం ఇండియాలో తలసరి స్థూల జాతీయ ఆదాయం రూ. 2.22 లక్షలుగా ఉంది. ప్రస్తుత స్థాయి నుంచి తలసరి స్థూల జాతీయ ఆదాయం 17.48 లక్షలు అంటే దాదాపు 8 రెట్లు పెరిగితేనే.. 2047 నాటికి భారతదేశం అధిక ఆదాయ దేశంగా మారుతుందని.. అందుకోసం ఈ సూత్రాలను ఆచరణలో పెట్టాలని ప్రపంచ బ్యాంకు సూచించింది.



**ఈ రంగాల్లో సమాంతరంగా అభివృద్ధి చెందితే..**

ప్రపంచంలో నెం.1 దేశంగా భారత్ మారాలంటే.. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం.. దేశంలో కొత్త పెట్టుబడులు పెరగాలి. పరిశ్రమలు అభివృద్ధి చెందాలి. ఉద్యోగ అవకాశాలు ఎక్కువ సృష్టించగలగాలు. మరీ ముఖ్యంగా మౌలిక వసతులను బలోపేతం చేయాలి. రోడ్లు, రైలు మార్గాలు, విమానాశ్రయాలు, డిజిటల్ కనెక్టివిటీ మెరుగుపరచడం వల్ల వ్యాపార వాతావరణం మెరుగవుతుంది. దీనితోపాటు విద్యా వ్యవస్థను ఆధునికీకరించాలి. సాంకేతిక నైపుణ్యాలపై ఎక్కువ దృష్టి పెట్టాలి. పరిశోధన రంగంలో పెట్టుబడులను పెంచాలి.

**ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టించాలి..**

ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశమైన భారతదేశం 2032 నాటికి ఎగువ మధ్యతరగతి ఆదాయ దేశంగా మారుతుందని ప్రపంచ బ్యాంకు చెబుతోంది. ఇది సాకారం కావాలంటే దేశంలో ఉన్న యువశక్తిని సద్వినియోగం చేసుకుని.. కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టించాలి. కార్మిక నిబంధనలను సరళీకరించి, మరింత మంది ప్రజలకు ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉంది. ఉత్పాదకతను పెంచేందుకు తయారీ రంగాన్ని బలోపేతం చేయాలి. మేక్ ఇన్ ఇండియా, ఆత్మ నిర్భర్ భారత్ లాంటి కార్యక్రమాలను మరింత ప్రోత్సహించాలి. విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు వ్యాపార నిబంధనలను సరళీకరించాలి.

**2047 నాటికి నెంబర్ 1 కావాలంటే..**

భారత వ్యవసాయ రంగాన్ని ఆధునికంగా మార్చాలి. కొత్త సాంకేతికతలను అందుబాటులోకి తేవాలి. కర్షకులకు ఎక్కువ ఆదాయం వచ్చేలా వ్యవస్థను మార్చాలి. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులను వేగంగా అమలు చేయాలి. ఈ మార్గంలో భారత్ వేగంగా అభివృద్ధి చెందితే, 2047 నాటికి ప్రపంచంలోనే పెద్ద ఆర్థిక శక్తిగా మారే అవకాశం ఉంది. ప్రభుత్వ విధానాలు, ప్రజల భాగస్వామ్యం, పరిశ్రమల సహకారం ఉంటే, భారతదేశాన్ని ధనిక దేశంగా మార్చడం అసాధ్యం కాదు.

## ఢిల్లీలో కాలుష్య నియంత్రణకు చర్యలు

**ఢిల్లీ :** నిత్యం తీవ్ర వాయు కాలుష్యంతో కొట్టిమిట్టాడే ఢిల్లీలో కాలుష్య నివారణ చర్యలకు శ్రీకారం చుట్టింది తాజా బీజేపీ ప్రభుత్వం. ఢిల్లీలో కాలుష్య నియంత్రణ చర్యలను బీజేపీ ప్రభుత్వం ప్రారంభించింది. ఢిల్లీలో కాలుష్య నియంత్రణ చర్యల్లో భాగంగా ఈరోజు (శనివారం) సమీక్ష నిర్వహించారు పర్యావరణ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సా. ఈ సమీక్షా సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకుంది ఢిల్లీ ప్రభుత్వం. పాత వాహణాలపై ఆంక్షలు, స్మోగ్ నిరోధక చర్యలు తప్పనిసరి చేయడంతో పాటు పబ్లిక్ ట్రాన్స్ ఫోర్ట్ కు ఎలక్ట్రిక్ వాహనాలను వినియోగించాలని నిర్ణయించింది. ఢిల్లీలోని అన్ని ఎత్తైన భవనాలు, హెూటళ్లు, వాణిజ్య సముదాయాలు వాయు కాలుష్యాన్ని అరికట్టడానికి యాంటీ స్మోగ్ గన్ లను ఏర్పాటు చేయడాన్ని తప్పనిసరి చేయాలని నిర్ణయం తీసుకున్నఆరు. ఢిల్లీలో కొన్ని పెద్ద హెూటళ్లు, కొన్ని పెద్ద కార్యాలయం సముదాయాలు, ఢిల్లీ విమానాశ్రయం, పెద్ద నిర్మాణ స్థలాలకు వెంటనే యాంటీ స్మోగ్ ఎక్స్ ని ఇన్ స్టాల్ చేయడాన్ని తప్పనిసరి చేయనున్నారు.

**వాహనాలకు 15 ఏళ్లు దాటితే..**

ఇక 15 ఏళ్లు దాటిన వాహనాలకు ఢిల్లీ బంకుల్లో ఇంధనం నిలిపివేయనున్నారు. 15 ఏళ్ల పైబడిని వాహనాలకు మార్చి 31 తర్వాత బంకుల్లో ఇంధనం పోయకూడదంటూ ఢిల్లీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## అసెంబ్లీలో విపక్ష నేత హెూదా మాకు ఇవ్వాలి: సంజయ్ రౌత్

ముంబై: మహారాష్ట్ర శాసనసభలో తమ పార్టీకి విపక్ష నేత హెూదా ఇవ్వాలని శివసేన నేత సంజయ్ రౌత్ డిమాండ్ చేసారు. మహారాష్ట్ర బడ్జెట్ సమావేశాలు మార్చి 3 నుంచి 26 వరకూ జరుగనున్న నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, అసెంబ్లీలో 10 శాతం సీట్లు లేకున్నా కూడా గతంలో విపక్ష పార్టీలకు అసెంబ్లీలో ప్రతిపక్ష హెూదా లభించిన సందర్భాలు ఉన్నాయని చెప్పారు. 288 మంది సభ్యుల అసెంబ్లీలో విపక్షాల బలం సుమారు 50 వరకూ ఉన్నట్టు ఆయన తెలిపారు. అసెంబ్లీలో ప్రతిపక్ష హెూదా ఇవ్వాలన్న తమ విజ్ఞప్తికి స్పీకర్ ఆమోదం తెలుపుతారని ఆశిస్తున్నట్టు చెప్పారు. మహారాష్ట్ర అసెంబ్లీలో శివసేన (యూబీటీ)కి 20 మంది ఎమ్మెల్యేలు ఉండగా, కాంగ్రెస్‌కు 16 మంది ఎమ్మెల్యేలు, శరద్‌పవార్ సారథ్యంలోని ఎన్‌సీపీకి 10 మంది ఎమ్మెల్యేల బలం ఉంది. కాగా, అసెంబ్లీలో ప్రతిపక్ష హెూదాను శివసేన (యూబీటీ) కోరితే, శాసనమండలిలో ప్రతిపక్ష హెూదాను తాము కోరనున్నట్టు కాంగ్రెస్ ఇప్పటికే ప్రకటించింది. ప్రస్తుతం శాసన మండలిలో శివసేన (యూబీటీ)నేత అంబదాస్ దాన్వే విపక్ష నేతగా ఉన్నప్పటికీ, ఎమ్మెల్సీగా ఆయన పదవీ కాలం 2024 ఆగస్టుతో ముగిసింది.

**మోహన్ భగవత్‌ను ఫాలో అవుతున్నాం...**

ప్రయాగ్‌రాజ్‌లో ఇటీవల ముగిసిన మహాకుంభమేళాకు పార్టీ నేతలు దూరంగా ఉండటంపై మీడియా అడిగిన ప్రశ్నకు సంజయ్ రౌత్ స్పందిస్తూ, తాము ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌ను ఉదాహరణగా తీసుకున్నట్టు చెప్పారు. "మహాకుంభ్‌కు మోహన్ భగవత్ హాజరయినట్టు నేను చూడలేదు. మేము ఆయన కోసం వేచిచూశాం. అయితే ఆర్ఎస్ఎస్ సీనియర్ నేతలెవరూ అక్కడ మాకు కనిపించలేదు" అని సంజయ్ రౌత్ సమాధానమిచ్చారు.



# 12 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు..?

**హైదరాబాద్:** ఈ నెల 12వ తేదీ నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు నిర్వహించనున్నట్లు సమాచారం. 12వ తేదీన ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించనున్నారు. 15వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టనున్నట్లు తెలిసింది. మార్చి చివరి వారంలో సీఎం రేవంత్‌రెడ్డి బృందం ఢిల్లీకి వెళ్లనుంది. ప్రధాని మోదీతో పాటు కేంద్ర మంత్రులను రాష్ట్ర ప్రభుత్వ బృందం కలవనుంది. కాగా, తెలంగాణ సర్కార్ శనివారం.. పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున కొత్త పథకాలను ప్రారంభించనుంది. పరేడ్ గ్రౌండ్‌లో మహిళా సంఘాలచే ఆర్టీసీ అద్దె బస్సులు- మొదటి విడతలో 50 బస్సులకు పచ్చ జెండా ఊపి సీఎం ప్రారంభించనున్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు చెల్లింపు, 31 జిల్లాల్లో మహిళా సంఘాలచే పెట్రోల్ బంకుల ఏర్పాటు కోసం అయిల్ కంపెనీలో ఒప్పందాలు, 32 జిల్లాల్లో జిల్లాకు 2 మెగా వాట్ల చొప్పున 64 మెగా వాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లకు వర్చువల్‌గా సీఎం శంకు స్థాపన చేయనున్నారు. 14 వేల అంగన్వాడీ టీచర్లు, హెల్పర్ల నియామక నోటిఫికేషన్ ప్రభుత్వం విడుదల చేయనుంది. ఇదిలా ఉండగా, ఇసుకతో పాటు ఇతర ఖనిజాల అక్రమ తవ్వకాలు, అక్రమ సరఫరాపై ఉక్కుపాదం మోపాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. గనుల శాఖపై శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. కఠిన చర్యలతోనే అక్రమాలను అడ్డుకోగలమని, ప్రభుత్వానికి ఆదాయం పెంచగలమన్నారు. ప్రభుత్వంలోని నీటి పారుదల, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్‌తో పాటు వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టే పనులకు టీజీఎండీసీ నుంచే ఇసుక



సరఫరా చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పెద్ద మొత్తంలో నిర్మాణాలు చేపట్టే నిర్మాణ రంగ సంస్థలకు అవసరమైన ఇసుకను టీజీ ఎండీసీ ద్వారానే సరఫరా చేయాలన్నారు. హైదరాబాద్ నగరంతో పాటు సమీప ప్రాంతాల్లోనే ఇసుక ఎక్కువగా వినియోగం జరుగుతోందని.. తక్కువ మొత్తంలో ఇసుక అవసరమైన వారు కొనుగోలు చేసేలా నగరానికి మూడు వైపులా ఇసుక స్టాక్ పాయింట్లు సాధ్యమైనంత త్వరగా ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. గనుల శాఖ పరిధిలోని వివిధ ఖనిజాల క్వారీలకు గతంలో విధించిన జరిమానాలు, వాటి వసూళ్లపైనా అధికారులను సీఎం ప్రశ్నించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న మైనర్ ఖనిజాల బ్లాక్‌ల వేలానికి వెంటనే టెండర్లు పిలవాలని సీఎం ఆదేశించారు.

# రెడ్డి కాంగ్రెస్ వర్సెస్ బీసీ కాంగ్రెస్

**హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో కుమ్ములాటలు, ఆధిపత్య పోరు, వర్గ విభేదాలు, సీనియర్స్ వర్సెస్ జూనియర్స్ వార్ ఇలాంటివన్నీ సర్వసాధారణమే. ఇవి లేకపోతే తెలంగాణ కాంగ్రెస్ పాలిటిక్స్ ఊహించలేం. ప్రతిపక్షంలో ఉన్నా , అధికారం చేతికొచ్చినా తీరు మాత్రం సేమ్ టూ సేమ్. తాజాగా గ్రూపు రాజకీయాలు కాస్త ప్రక్కకు జరిగి ఇప్పుడు బిసి వర్సెస్ రెడ్డి సమాజిక వర్గం పేరుతో విమర్శల దాడి పెరిగింది. ఏదో? అలవోకగా వచ్చిన మాటలంటే కాదు , కాంగ్రెస్ లో జమానా కాలం నుండి ఉండికూ?డా వాళ్లు మాట్లుతున్న మాటలు వింటుంటే ఇందేందిరా భయ్ కాంగ్రెస్ లొల్లి అనకతప్పడంలేదు. ఎందుకిలా ఒక్కరి తరువాత ఒకరు అన్నట్లు బిసి నేతలు కాంగ్రెస్ లో రెడ్డి సామాజిక వర్గాన్ని టార్గెట్ చేస్తున్నారనేది కోటి డాలర్ల ప్రశ్నగా మిగిలింది. నిన్నగాక మొన్న తీన్మార్ మల్లన్న బిసి బహిరంగ సభలో రెడ్డి సామాజికవర్గంపై అగ్గిమీద గుగ్గిలంలా మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రానికి చివరి రెడ్డి సిఎం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాబోయే 2028 ఎన్నికల్లో తెలంగాణకు బిసి ముఖ్యమంత్రి కాబోతున్నాడంటూ , బిప్ సౌండ్స్ వేయాల్సిన పదజాలంతో రెడ్డిసామాజిక వర్గంపై రెచ్చిపోయారు. కులగణన పేరుతో 42లక్షల మంది బిసిలను చంపేస్తారా, లెక్కలోనే లేకుండా చేస్తారా అంటూనే 16లక్షల మంది ఓసీ జనాభా ఎలా పెరిగారంటూ ప్రశ్నించారు. కులాల మధ్య చిచ్చురేపుతున్న నోటిదూల వెనుక వ్యూహం ఇదేనారేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహించిన కులగణన సర్వేనే తగులబెట్టి, అది ఓ చెత్త సర్వే అంటూ రెచ్చిపోయారు. ఇలా బిసిలను ఐక్యం కావాలంటూనే రెడ్డి సామాజిక వర్గంపై చెలరేగిపోయారు కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్ మార్ మల్లన్న. బిఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అదేపనిగా ప్రభుత్వతీరును ఎండగడుతూ, కాంగ్రెస్ పార్టీ మనసు దోచుకున్న మల్ల, రేవంత్ రెడ్డి సహకారంతో పార్టీలోకి ఎంట్రీ ఇవ్వడం, ఎమ్మెల్సీగా గెలవడం జరిగింది. ఒక్కమాటలో చెప్పాలంటే మల్లన్న రాజకీయ భవిష్యత్ కు మార్గం చూపింది కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రోత్సాహం. మరి ఇప్పుడు ఎందుకిలా రెడ్డి సమాజికవర్గంపై కత్తలు నూరుతున్నాడనేది అంతుచిక్కడంలేదు. ఒకవేళ రేవంత్ వ్యూహంలో మల్లన్న దూకుడు భాగమైతే అది రెడ్డి వర్గాన్నె ఎందుకు టార్గెట్ చేస్తారు. అలా చేయడం ద్వారా బిసిలు కాంగ్రెస్ కు మరింత



దగ్గరవుతారని ఇలా సొంత ఇంట్లో కులం మంట పెట్టి చలికాచుకుంటున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. దశాబ్దాలుగా రెడ్డి పాలన ,పెత్తనం ఇక చాలు, బిసిల ఓట్లు ఎలాగో ఎక్కువ , మనం అధికారం రావడానికి? ఏం తక్కువ అనుకుని ముందుకు దూసుకుపోతున్నారనే మాటలు వినిపిస్తున్నాయి. ఇలా సొంత పార్టీలో మల్లన్న రేపిన కులం కుంపటి ఎంతరకూ కాంగ్రెస్ కు మేలు చేస్తుందో చూడాలి. ఇదిలా ఉంటే తాజాగా మరో బిసి సీనియర్ నేత, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ సైతం, కాంగ్రెస్ పార్టీలో కొందరు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నేతలు తన రాజకీయ భవిష్యత్ కు దెబ్బకొట్టారని తీవ్ర ఆరోపణలు చేసారు. ఏకంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, జానా రెడ్డి అంటూ పేర్లు ప్రస్తావించి మరీ రెడ్డి సామాజిక వర్గంపై సంచలన వ్యాఖ్యలు చేసారు. యాదవులకు ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వరా అంటూ నిలదీశారు. రాహుల్ గాంధీ గట్టిగా చెబితేనే కులగణనకు ఈ రెడ్డి నేతలు ఒప్పుకున్నారని, లేదా కులగణన కూడా జరిగేదికాదంటూ మరో అడుగు ముందుకేసి సొంత పార్టీలో రెడ్డినేతలను రచ్చకీడ్చారు. సాధారణంగా వివాదాలకు ఆమడదూరంలో ఉండే అంజన్ కుమార్ యాదవ్ , ఒక్కసారిగా రెడ్డినేతలపై కత్తులు దూయడం వెనుక కారణాలేంటి..? ఈ ఇద్దరు నేతల మాటల తూటలచాటున దాదిన రాజకీయ వ్యూహంపై సర్వత్రా చర్చనడుస్తోంది. అంజన్ కుమార్ యాదవ్ దాదాపు రాజకీయాలకు దూరమైపోయారు అనుకున్న సమయంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. అవునన్నా, కాదన్నా రేవంత్ నాయకత్వంలో తన కుమారుడు అనిల్ కుమార్ యాదవ్ కు రాజ్యసభ ఎంపీగా ప్రాధాన్యత దక్కింది. ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ కూడా రేవంత్ కు అత్యతంత సన్నిహితుల్లో ఒకరు, తాను నమ్మిన కోర్ టీమ్ లో ఒకడు . మల్లన్న సైతం రేవంత్ తో సన్నిహితింగానే మెలుగుతున్నారు. బిఆర్ ఎస్ పై ప్రజావ్యతిరేకత కలగడంలో కీలకంగా వ్యవహరించారు. రేవంత్ సపోర్టుతో ఎమ్మెల్సీ అయ్యారు. ఇలా రెడ్డివర్గంపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్న ఈ ఇద్దరు కాంగ్రెస్ నేతలూ రేవంత్ కు సన్నిహితులే. మరెందుకు ఇలా ఆ సామాజివర్గాన్నే రెచ్చగొడుతున్నారనేది వెనుక పెద్ద వ్యూహమే ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి. బిసి కాంగ్రెస్,వర్సెస్ రెడ్డి కాంగ్రెస్ గా వేరుచేయడంతో మొదలై బిసిలకు ప్రాధ్యాన్యత ఇచ్చేలా చేస్తూ, తమ కాంగ్రెస్ సాధించిన ఘనతగా తిరిగి కాంగ్రెస్ కు బిసిలను ఫిక్స్ ఓగ్ బ్యాంక్ గా మార్చాలనేది రేవంత్ వ్యూహం లో భా?గమంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఇలా బిఆర్ ఎస్ కు బిసిలు మరలకుండా కాంగ్రెస్ తో ఉండేలా , రేవంత్ అండతోనే ఇలా బీసి నేతలు రెడ్లపై రెచ్చిపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

# సౌత్ హైదరాబాద్ పరుగులు

**హైదరాబాద్ :** రైజింగ్ తెలంగాణ పేరుతో రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి.. మరో భారీ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. ప్రస్తుత రింగ్ రోడ్డు నుంచి త్వరలోనే నిర్మించనున్న రీజినల్ రింగ్ రోడ్డుకు అనుసందానంగా దాదాపు.. 41.5 కిమీ మేర నిర్మించనున్నారు. దీనికి దివంగత పారిశ్రామికవేత్త రతన్ టాటా పేరును పెట్టాలని నిర్ణయించారు. ఈ ప్రాజెక్టు కోసం ఏకంగా రూ.4.030 కోట్ల మేర ఖర్చు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం అంచనాలు రూపొందించగా.. హైదరాబాద్ నగరాన్ని దక్షిణం వైపు విస్తరించాలన్న రేవంత్ ఆలోచనలకు ఈ ప్రాజెక్టు కీలకంగా పని చేస్తుందని అంటున్నారు. హైదరాబాద్ ను అంతర్జాతీయ నగరంగా రూపొందించాలనే ప్రణాళికల్లో నుంచి పుట్టుకు వచ్చిన ఫ్యూచర్ సిటీ నిర్మాణంతో పాటుగా మహానగరాన్ని అన్ని వైపులా విస్తరించాలన్నది సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళిక. అందుకు తగ్గట్టుగానే.. ఓవైపే నెలకొన్న పరిశ్రమలు, ఐటీ సెక్టార్ వంటి రంగాలను నగరం చుట్టూరా విస్తరించేందుకు.. ఫ్యూఛర్ సిటీని శంషాబాద్ వైపు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ఆలోచనలకు కొనసాగింపుగా.. మరో భారీ గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డు నిర్మాణానికి రేవంత్ రెడ్డి పచ్చజెండా ఊపారు. ఇందులో భాగంగా.. ప్రస్తుతం నగరం చుట్టూ ఉన్న రీజినల్ రింగ్ రోడ్డు రావిర్యాల ఇంటర్ ఛేంజ్ నుంచి ఆమన్ గల్ దగ్గర ప్రతిపాదిత రీజినల్ రింగ్ రోడ్డు వరకు దాదాపు 41.05



కి.మీ మేర నిర్మించనున్నారు. ఓఆర్ఆర్ ? ఆర్ఆర్ఆర్ మధ్య అనుసంధానంగా ఈ నూతన హైవే ఉండాలన్నది సర్కార్ ఆలోచనగా కనిపిస్తోందిప్రస్తుత మహానగరానికి ఓఆర్ఆర్ బాటలు వేస్తే.. భవిష్యత్ విశ్వనగర ఆవిష్కరణలో ఆర్ఆర్ఆర్ కీలక పాత్ర పోషిస్తుందన్నది తెలంగాణ ప్రభుత్వ ఆలోచన. అందులో భాగంగానే.. నిర్మించ తలపెట్టిన ఫ్యూచర్ సిటీ, ఆదిభట్ల వంటి కీలక ప్రాంతాల నుంచి ఆమన్ గల్, దాని సమీప ప్రాంతాలకు రవాణాను సులభతరం చేయొచ్చని భావిస్తున్నారు. రేవంత్ రెడ్డి కలల ప్రాజెక్టు అయిన ఫ్యూచర్ సీటీకి సకల సౌకర్యాలు, అన్ని వైపుల నుంచి ప్రయాణ మార్గాల్ని అనుసంధానించేందుకు.. ఈ రహదారి నిర్మించాలని ఆలోచిస్తున్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతల్ని రేవంత్ సర్కార్.. హైదరాబాదా మెట్రో డెవలప్ మెంట్ అథారిటీ , హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ లకు అప్పగించారు.రేవంత్ సర్కార్ యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలని తలపెడుతున్న ఈ ప్రాజెక్టు కోసం ఫిబ్రవరి 28 నుంచి ఊఓఆం బిడ్లు ఆహ్వానించనున్నట్లు తెలిపింది. ఈ భారీ ప్రాజెక్టు నిర్మించేందుకు అర్హులైన బిడ్డర్లు, ఏజెన్సీలు కొటేషన్లు సమర్పించాలని కోరారు. కాగా.. ఈ రతన్ టాటా రేడియల్ రహదారిని రెండు ఫేజ్ లలో నిర్మించనున్నారు. ఇందులో మొదటి భాగాన్ని ఓఆర్ఆర్ దగ్గరి రావిర్యాల నుంచి మీర్ ఖాన్ పేట్ వరకు 19.2 కి.మీ నిర్మించనున్నారు. ఇందుకోసం రూ.1,665 కోట్ల అంచనా వ్యయాన్ని ఖర్చు చేయనున్నారు.రెండో దశలో మీర్ ఖాన్ పేట నుంచి ఆమన్ గల్ దగ్గరి ప్రతిపాదిత ఆర్ఆర్ఆర్ రోడ్డు వరకు 22.30 కి.మీ నిర్మించనున్నారు. ఇందుకోసం రూ. 2,365 కోట్లను వెచ్చించనున్నట్లు సమాచారం. రేవంత్ సర్కార్ తలపెట్టిన ఈ ప్రతిపాదత రహదారిని 6 లేన్లతో నిర్మించనుండగా.. ఇది ఇబ్రహీం పట్నం, మహేశ్వరం,కందుకూరర్, యాచారం, కడ్తాల్, అమన్ గల్ మండలాలతో పాటు రంగారెడ్డి జిల్లాలోని 14 గ్రామాల నుంచి వెళ్లనుంది.

## రేవంత్ రెడ్డి, కేసీఆర్ పాత మిత్రులు

-మొదటిపేజీ తరువాయి

విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో రేవంత్ రెడ్డిపై అసంతృప్తి వ్యక్తం అవుతోందని, తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డి మాటలను పట్టించుకోవడం లేదని అన్నారు. తాను సిద్ధాంతానికి, విలువలకు కట్టుబడి ఉండే వ్యక్తినని, సీఎం వైఫల్యాలు, అసమర్థతను తనపైన రుద్దితే సహించబోనని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నపుడు రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రాజెక్టులకు కేటాయింపులు చేయాలని సూచించారు. రీజినల్ రింగ్ రోడ్డుకు ప్రధానిని తానే ఒప్పించానని, రీజినల్ రింగ్ రోడ్డు తొలి ఫేజ్‌కు త్వరలోనే నిధులు విడుదల అవుతాయని తెలిపారు. అలాగే దక్షిణాదిలో లోక్‌సభ సీట్లు తగ్గుతాయని గగ్గోలు పెడుతున్నారని, సీట్లు తగ్గిస్తామని కేంద్రం చెప్పిందా లేదా మోదీ, అమిత్ షా చెప్పారా? అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి, కేసీఆర్ పాత మిత్రులని, కేసీఆర్ కాంగ్రెస్‌తో కలిసి పని చేశారని గుర్తు చేశారు. ఎస్ఎల్బీసీ దగ్గర పనులు జరుగుతుంటే వెళ్లి రాజకీయాలు చేయవద్దని హితవు పలికారు.

## కేసీఆర్ అప్పు చేసి సంపద సృష్టించి ప్రజలకు పంచారు




-మొదటిపేజీ తరువాయి

మోయొద్దని కాంగ్రెస్ కొత్త ఇన్చార్జి మీనాక్షి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అప్పట్లో చంద్రబాబుకు బ్యాగులు మోస్తే ,ఇప్పుడు కాంగ్రెస్ అధిష్టానానికి రేవంత్ రెడ్డి బ్యాగులు మోస్తున్నాడని ఆరోపించారు. మంచి మైక్ లో చెప్పాలి చెడు చెవిలో చెప్పాలంటున్న రేవంత్ ఒక్క మంచి పని చేయలేదు కాబట్టే ఎవరూ మైక్ లో చెప్పడం లేదన్నారు. హైడ్రా విధ్వంసం, ఆర్ఆర్ టాక్స్, భూకబ్జాలు, అంతులేని అవినీతితో కుప్పకూలిన ఎస్ఎల్బీసీ టన్నెల్, మొన్ననే కొట్టుకపోయిన పెద్దవాగు, మునిగిన వట్టెం పంప్ హౌస్ ఇలా చెప్పడం మొదలుపెడితే రేవంత్ చెవుల నుంచి రక్తం కారుతుందన్నారు. జనవరి 26న ఖాతాల్లో డబ్బులు పడతాయని హామీ ఇచ్చి, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని చెప్పారు. రుణమాఫీ జరగలేదు, పెన్షన్లు పెరగలేదు, రైతు భరోసా లేదు, ఆడబిడ్డలకు తులం బంగారం లేదు, కళ్యాణ లక్ష్మి నిలిపివేశారు" అని ఆరోపించారు. "హైడ్రా, మూసి కూల్చివేతలతో రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని దెబ్బతీశారు. మేడ్చల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారి వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్య చేయడం దురదృష్టకరయని అన్నారు రాబోయే పంచాయతీ, ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయాన్ని సాధిస్తుందని, కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి అయితేనే తెలంగాణ అగ్రస్థానంలో నిలుస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. "తెలంగాణ ప్రయోజనాల కోసం కేసీఆర్ గారే శ్రీరామరక్ష అన్న కేటీఆర్, గులాబీ జెండా ఎగిరితేనే తెలంగాణ గెలుస్తుంది నిలుస్తుందని అన్నారు.

## జనాభాకు మించి ఎస్సీ రిజర్వేషన్లను అనుభవించిన మాలలు..

**హైదరాబాద్:** మాలలు జనాభాకు మించి ఎస్సీ రిజర్వేషన్ ఫలాలను అనుభవించారని ఎమ్మార్పీఎస్ అధినేత, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆరోపించారు. ఎస్సీ రిజర్వేషన్ల సమాన కంపెనీ కోసం తాము వర్గీకరణ ఉద్యమం చేపడితే మాలలు అడ్డుకున్నారని విమర్శించారు. జస్టిస్ షమీ అక్తర్ నివేదిక శాస్త్రీయంగా లేదని గ్రూపుల్లో కులాల చేర్పు సరిగ్గా లేదని, దీనిని సవరించాలన్నారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఎస్సీ



కులాల సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ ఎస్సీలలోని నేతకాని, మహార్, ఓలియ దాసరి, మాల దాసరి, మిత్ అయ్యల్‌వార్, డోర్, మంగ్, మాంగ్ గరోడి తదితర కులాలను ప్రత్యేక గ్రూపులో కాకుండా గ్రూపు-3లో చేర్చారని, మాలల ఒత్తిడి వల్లనే ఇది జరిగిందని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణలో అన్ని కులాలకు న్యాయం జరగాలన్నదే తన లక్ష్యమన్నారు. ఎస్సీలలోని అన్ని కులాలకు తహసీల్దార్ ద్వారా కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాజీ ఎంపీ వెంకటేష్ మెహతా మాట్లాడుతూ నేతకాని కులస్థులను ప్రత్యేక గ్రూపులో చేర్చాలని, మాలలతో కలిసి ఉండమని అన్నారు. కార్యక్రమంలో వివిధ సంఘాలకు చెందిన నేతలు బి.దీపక్‌కుమార్, పృథ్వీరాజ్‌యాదవ్, దుర్గం రాజేష్, రాంబాబు, బాలాజీ, చంద్రశేఖర్, సోమయ్య, కిష్టయ్య, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం.. ఎనిమిది మంది మృతి

-మొదటిపేజీ తరువాయి

మరింత సమయం పడుతుందని తెలిపారు. టన్నెల్ బోరు మిషన్ కట్ చేసి ఆపరేషన్ చేస్తున్నారని చెప్పారు. టన్నెల్ సహాయక చర్యలపై ప్రతిపక్షాలు ఘటనపై ఇష్టానుసారంగ మాట్లాడుతున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**అత్యంత విచారకరం: ఎమ్మెల్యే వంశీకృష్ణ**

టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న ఎనిమిది మంది చనిపోవడం అత్యంత విచారకరమని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. రాడార్ ద్వారా నలుగురి మృతదేహాలు ఒకచోట.. మరో ఇద్దరివి మరోచోట.. మరో ఇద్దరివి మరోచోట గుర్తించారని తెలిపారు. అక్కడ తవ్వకాలు జరుగుతున్నాయని.. రేపు మధ్యాహ్ననికల్లా మృతదేహాలు బయటపడే అవకాశం ఉందని ఎమ్మెల్యే వంశీ కృష్ణ పేర్కొన్నారు.

## మళ్లీ మట్టిపాత్రలలో వంటకాలు

**హైదరాబాద్ :** మట్టి పాత్రలు అంటే మన పూర్వీకుల కాలంలో వాడేవాళ్లు. ఇంకా చెప్పాలంటే రెండు తరాల కిందటి వరకు వాటిని బాగానే వినియోగించారు. మంచినీళ్లు తాగే కుండల నుండి వంట పాత్రల వరకూ అన్ని మట్టితో చేసినవే ఉండేవి. వాటిని వాడితేనే ఆరోగ్యం. అందుకే పెద్దలు మట్టి పాత్రలలో చేసే వంటలను ఇష్టంగా తినేవారు. తరువాత రోజుల్లో పరిస్దితులు మారిపోయాయి. కాలక్రమంలో మట్టి పాత్రలు కనుమరుగైయ్యాయి. ఎంతలా అంటే అప్పట్లో ఉండేవి ఇవి అనేలా పరిస్దితులు వచ్చాయి.కానీ నేటి రోజుల్లో సీన్ రివర్స్ అయ్యింది.మనం మట్టి నుండే వచ్చాం.. ఆ మట్టి నుండే మనుగడ నేర్చుకున్నాం.. దాన్ని మరిచినా భేషుగ్గా బ్రతకగలం అనుకున్నాం. కానీ కాలం గిర్రున తిరిగి మళ్లీ మట్టిని మన వంటింటికి చేర్చింది. విద్యుత్ కుక్కర్లు, నాన్‌స్టిక్ ప్యాన్‌లు, స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు ..ఇలా ఆర్టిఫిషియల్ రోజులకి గుడ్‌బై చెబుతూ... మట్టి పాత్రల్లో వంట చేసుకొని ఆహా ఏమి రుచి అనే రోజులొచ్చాసాయి. మన తాతల కాలమంతా మట్టి చుట్టే తిరిగింది. పంటల నుంచి వంటల దాకా...అంతా అప్పట్లో మట్టిని నమ్ముకునే జీవనం సాగించారు. అయితే కాలక్రమంలో మనిషి కొత్త 'పాత్ర'ల్లోకి మళ్లాడు. దాదాపుగా మట్టి పాత్రల్లో వంట అనేది మరిచిపోయాడు.కానీ ఇప్పుడు పరిస్థితుల్లో ఊహించని మార్పులొచ్చాయి. కోవిడ్ తరువాత ఆరోగ్యంపై పెరిగిన అవగాహన, సోషల్ మీడియా ప్రభావం పుణ్యమా అని మళ్లీ మట్టికి జీవం వచ్చింది. సహజమైన జీవన విధానం ద్వారా కలిగే లాభాలు అర్థం చేసుకున్న కొందరు మళ్లీ పాత రోజుల్ని గుర్తు చేస్తున్నారు. మట్టి పాత్రలనగానే కుండలు తప్ప మరేం గుర్తుకు రావు. కానీ మారుతున్న ఆలోచనా ధోరణులకు అనుగుణంగా మట్టితో చేసిన అన్ని రకాల వంట పాత్రలు ఇప్పుడు హైదరాబాద్ వంటి హైటెక్ నగరాలలో సైతం దొరుకుతున్నాయి.

# సంపాదకీయం

## యుఎస్ ఎయిడ్ ఉద్దేశం!

అంతర్జాతీయ అభివృద్ధికి సహాయం అందించేందుకు సంబంధించిన తమ సంస్థ (యు.ఎస్.ఎయిడ్)ను మూసేయాలని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నిర్ణయం తీసుకున్నారు. దేశంలోని రెండు ప్రధాన పాలక పార్టీలైన బిజెపి, కాంగ్రెస్‌ల మధ్య ఇది ఒక ముష్టి యుద్ధానికి దారితీసింది. ఈ మూసివేత నిర్ణయంతో పాటు యు.ఎస్.ఎయిడ్ నిధుల గ్రహీతలుగా వున్న వారి జాబితా కూడా ప్రకటితమైంది. ఈ జాబితా ఆధారంగా భారతదేశంలో ఓటింగ్ శాతం పెంపుదల కోసం 2.1 కోట్ల డాలర్ల నిధులు అందినట్టు ట్రంప్ చెబుతున్నారు. ఆయన ఎవరో ఒకరిని ఎన్నికయ్యేలా చేసేందుకోసం ఈ నిధులు ఉద్దేశించాయంటూ ట్రంప్ ఈ వాదనను మరింత ముందుకు తీసుకువెళ్లారు. దీని కొనసాగింపుగా మరో ముఖాముఖిలో 'ఓటింగ్ శాతం పెంపుదల కోసం ఈ నిధి భారతదేశంలోని తన స్నేహితుడు మోడీకి చేరింద'ని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ప్రకటనలను తీవ్రంగా పరిశీలించవలసిన అవసరముంది. వీటిపై లోతుగా దర్యాప్తు చేయాలి. నిజమని తేలేట్టయితే గనక ఇది మన దేశ ప్రజాస్వామ్య ప్రక్రియలో విదేశీ శక్తుల ప్రత్యక్ష జోక్యం తప్ప మరొకటి కాబోదు. కనుక ఈ డబ్బు నిజంగా ఏ ప్రయోజనాల కోసం ఎవరికి చేరింది, తెలుసుకునే హక్కు మనకుంది. యు.ఎస్.ఎయిడ్ అనేది ఎలాంటి ప్రతిఫలాపేక్ష లేకుండా అవసరమైన దేశాలకు, సమాజాలకు సహాయం అందజేసే అమాయకమైన సంస్థ ఏమీ కాదు. అమెరికా విదేశాంగ శాఖ వ్యవహారాల కొనసాగింపుగానే అది పనిచేస్తుంది. దాని దుందుడుకు విదేశాంగ విధాన ప్రయోజనాలను ముందుకు తీసుకుపోవడానికే పనిచేస్తుంది. ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో నాటి సోవియట్ యూనియన్ ప్రభావాన్ని వెనక్కు కొట్టడానికే జాన్ ఎఫ్ కెనడీ యు.ఎస్.ఎయిడ్ నెలకొల్పారు. అప్పటి నుంచి ఆ యా దేశాలలో ప్రభుత్వాల మార్పులోనూ అమెరికా కార్పొరేట్ ప్రయోజనాలను కాపాడి సోషలిస్టు ఉద్యమాలను అణచివేయడంలోనూ అది ముఖ్య పాత్రవహించింది. ఇటీవల అంటే 2023లో కూడా మెక్సికో మాజీ అధ్యక్షుడు ఆండ్రూ మాన్యుయేల్ లోపెజ్ ఒబ్రడార్ తన దేశ అంతర్గత వ్యవహారాలలో అమెరికా జోక్యాన్ని ఖండించారు. తన ప్రభుత్వానికి వ్యతిరేకమైన గ్రూపులకు యు.ఎస్.ఎయిడ్ నిధులు నిలిపేయాలని డిమాండ్ చేశారు. 2014లో యు.ఎస్.ఎయిడ్ క్యూబన్ ట్విటర్ వేదికగా జున్‌జునే అన్న ప్లాట్‌ఫాంను ఏర్పాటు చేసి సోషలిస్టు క్యూబాలో అశాంతి, అస్థిరత సృష్టించేందుకు ప్రయత్నించింది. అమెరికా ప్రయోజనలకు ముప్పుగా పరిగణించే ప్రభుత్వాలను మార్చివేయడానికి తామిచ్చే సహాయాన్ని సాధనంగా వాడటమనేది కొత్త లక్షణమేమీ కాదు. భారత దేశానికి ఈ విషయంలో మినహాయింపు కూడా లేదు. కేరళలో ఎన్నికైన తొలి కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని తొలగించేందుకు కాంగ్రెస్ పార్టీ ఈ సహాయాన్ని ఎలా వినియోగించిందో సాక్ష్యాధారాలతో సహా బయటపడింది. 1957–59 మధ్య అంటే కేరళలో ఇ.ఎం.ఎస్.నంబూద్రిపాద్ నాయకత్వాన కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడిన సమయంలో భారతదేశంలో పనిచేసిన అమెరికా మాజీ రాయబారి ఎల్స్‌వర్త్ బంకర్ ఒక ఇంటర్వ్యూలో ఆ విషయాన్ని కుండబద్దలు కొట్టినట్టుగా చెప్పారు. "మేము కాంగ్రెస్ పార్టీకి ఆర్థిక సహాయం చేశామన్నది వాస్తవం' అని ఆయన చెప్పారు. ఆ ప్రభుత్వాన్ని తర్వాత రద్దు చేసిన సంగతి కూడా తెలిసిందే. బంకర్ వాస్తవాలు బయటపెట్టిన సంచలన ఈ ఇంటర్వ్యూ పాఠం రికార్డులు కొలంబియా విశ్వవిద్యాలయం మౌఖిక చరిత్ర విభాగం ఆర్కైవ్స్‌లో అందుబాటులో వున్నాయి. అదే విధంగా 1973–75 మధ్య భారత దేశంలో పనిచేసిన అమెరికా రాయబారి డేనియల్ పాట్రిక్ మొయిన్‌హాన్ ఇలాంటి మరో ఒప్పుకోలు ప్రకటన చేశారు. ప్రమాదకర శాంతి (డేంజరస్ పీస్) అనే తన పుస్తకంలో మోయిన్‌హాన్ కమ్యూనిస్టుల పట్టును ఎదుర్కోవడం కోసం కాంగ్రెస్ పార్టీకి అమెరికా రెండు సందర్భాల్లో ఒకసారి కేరళలో మరోసారి పశ్చిమ బెంగాల్‌లో నిధులు సమకూర్చిందని వెల్లడించారు. భారత దేశ అంతర్గత రాజకీయ వ్యవహారాల్లో అమెరికా చాలా చురుకైన పాత్ర పోషించిందనీ, గట్టిగా జోక్యం చేసుకుందనీ అమెరికా రాయబారులు స్వయంగా ఒప్పుకున్న ఈ రెండు సందర్భాలు సుస్పష్టం చేస్తున్నాయి. ప్రజాస్వామికంగా ఎన్నికైన కమ్యూనిస్టు ప్రభుత్వాలను కూలదోసేందుకు ఆ విధంగా అమెరికా జోక్యం చేసుకుందని అర్థమవుతుంది. కనుక కాంగ్రెస్, బిజెపి (లేదా దాని పూర్వ రూపమైన జనసంఘ్)లకు విదేశీ జోక్యాన్ని ఆహ్వానించే విషయంలో ఎలాంటి అభ్యంతరం లేదనే వాస్తవాన్ని బట్టి చూస్తే దేశ సార్వభౌమత్వం పట్ల ప్రజాస్వామ్య వ్యవస్థల పట్ల వారి నిబద్ధత ఏపాటిదో లేక నిబద్ధతా లేమి ఎంతటిదో కళ్లకు కడుతుంది. ఈ నేపథ్యంలో చూసినప్పుడు భారత దేశంలో ఓటింగు శాతం పెంపు కోసం 2.1 కోట్ల డాలర్ల చెల్లింపులు చేసినట్టు అమెరికా అధ్యక్షుడు వెల్లడించిన అంశం చాలా తీవ్రంగా తీసుకోవలసి వుంటుంది. దీన్ని విస్మరించడం లేదా తోసిపారేయడం కుదిరేది కాదు. అసలు అది దేనిగురించోనన్నట్లు మాట్లాడుతూ బిజెపి లేదా కాంగ్రెస్‌లు దాన్ని కప్పిపుచ్చడం జరగనివ్వకూడదు. ట్రంప్ ప్రభుత్వ వ్యాఖ్యలు ఆందోళన కలిగిస్తున్నాయనీ ప్రభుత్వం దానిపై పరిశీలన జరుపుతున్నదనీ విదేశాంగ మంత్రి ప్రకటించారు. అంతకు మించి అసలు ఈ చెబుతున్న వాటిలో ఏమైనా నిజముందా లేదా అనేదానిపై మంత్రి పూర్తి మౌనమే వహించారు. కొన్ని మీడియా సంస్థలైతే ఈ నిధులు ఇండియా కోసం కాదనీ బంగ్లాదేశ్ కోసం ఉద్దేశించినవనీ వార్తలు ఇచ్చాయి. ట్రంప్ ఢాకాను ఢిల్లీ అని పొరబడి వుండొచ్చని చెప్పాయి. ఈ రకమైన వివరణ ఆశ్చర్యకరంగా వుండొచ్చు. ఏమైనా భారత దేశ వ్యవహారాల్లో యు.ఎస్.ఎయిడ్ జోక్యందారీ కార్యకలాపాలేమిటన్న దానిపై స్పష్టమైన పారదర్శకమైన వివరాలు సమకూర్చవలసిన బాధ్యత ప్రభుత్వంపైనే వుంటుంది. ట్రంప్ చెప్పిన విషయాలపై ఆర్థిక శాఖ కూడా మౌన ముద్ర దాల్చింది. 2023–24లో ఏడు ప్రాజెక్టులకు గాను యు.ఎస్.ఎయిడ్ ద్వారా 75 కోట్ల డాలర్లు (సుమారు 6,501 కోట్ల రూపాయలు) చేరినట్టు ఆ శాఖ వార్షిక నివేదిక పేర్కొంది. నీటి సరఫరా, పారిశుధ్యం వంటి పథకాలు వీటిలో వున్నాయి. అయితే ఈ 2.1 కోట్ల డాలర్ల గురించి మాత్రం ఆ నివేదిక ప్రస్తావించలేదు. ప్రభుత్వ నివేదికలు చెప్పే ప్రకారం యు.ఎస్.ఎయిడ్ ఏర్పడిన తర్వాత ఇప్పటి వరకూ భారత దేశంలోని వివిధ రంగాలలో 555 ప్రాజెక్టులకు లక్షన్నర కోట్ల రూపాయల నిధులు సమకూర్చింది. వరసుగా వచ్చిన అన్ని ప్రభుత్వాలు ఏ పార్టీకి చెందినవనే దాంతో నిమిత్తం లేకుండా యు.ఎస్.ఎయిడ్ నిధులను ఉపయోగించుకున్నాయి. ఇదిలా వుంటే బిజెపి ప్రభుత్వం విదేశీ నిధుల (నియంత్రణ) చట్టాన్ని ఆయుధంగా మార్చుకుని వివిధ పరిశోధనా సంస్థలకూ, స్వచ్ఛంద సంస్థలు (ఎన్‌జివో)లకూ నిధులు రాకుండా అడ్డుకున్నది. అదే సమయంలో ఆర్‌ఎస్‌ఎస్ దాని భావజాలంతో ముడిపడిన ఇతర సంస్థలు మాత్రం నిరాటంకంగా నిధులు తెచ్చుకోవడానికి అనుమతినిచ్చింది. ఈ పచ్చి ద్వంద్వ ప్రమాణాలు బిజెపి బూటకత్వాన్ని బట్టబయలు చేశాయి. మెజారిటీ మతతత్వ భావజాల ఎజెండాను ముందకు తీసుకుపోవడానికిగాను విదేశీ నిధులు వినియోగించే విషయంలో దానికి పెద్ద పట్టింపు లేదని కూడా తేటతెల్లం చేస్తున్నాయి. యు.ఎస్.ఎయిడ్ నిధుల పూర్తి వివరాలు, ఆ ప్రాజెక్టుల స్వభావం, భారతదేశ అంతర్గత వ్యవహారాలలో దాని చొరబాటు తప్పక బయటికి తేవాలి. తన వ్యాపార ప్రయోజనాలు నెరవేర్చుకోవడం కోసం ప్రభుత్వ విధానాలను అమెరికా ఏ విధంగా ప్రభావితం చేసిందో తెలుసుకోవలసిన హక్కు భారతీయులకు ఉంది. అంతకన్నా ముఖ్యంగా యు.ఎస్.ఎయిడ్ ద్వారా అమెరికా రాజకీయ ప్రభావం ఏ మేరకు నడించిందో తెలుసుకోవలసిన హక్కు మనకుంది. దేశ సమైక్యత, సార్వభౌమత్వాల పరిరక్షణకు సంబంధించి ప్రభుత్వం తన స్వచ్ఛతను నిరూపించుకోవడం అవసరం.

# రాష్ట్ర తొలి మహిళా మంత్రి మాసూమా బేగం

కాలం ఏదైనా సమాజంలో, మిగతా మతాల కన్నా ముస్లిం సమాజంలో ఇస్లాం మతంలో స్త్రీల పరిస్థితి పూర్తి భిన్నమైంది. మతాలన్నీ స్త్రీని, పురుషుని తర్వాతనే రెండవ స్థానంలో పరిగణిస్తున్నప్పటికీ, ఇస్లాం మతం స్త్రీని పరదా చాటు వ్యక్తిగా చూసింది. పరాయి పురుష ల కంటపడటమే నేరంగా కట్టడి విధించింది. పరదా అంటే కొన్ని వర్గాలలో మహిళలు వారి దేహాన్ని కనపడకుండా కప్పుకొనే సాంప్ర దాయ ఆచారం. కొన్ని ప్రాంతాలలో స్వచ్ఛందంగా, మరి కొన్ని ప్రాంతాలలో ఆంక్షల నేపధ్యంలో మహిళలు స్వేచ్ఛగా మసలే హక్కును కోల్పోయారు. బురఖా అనేది ఇస్లాం మత ఆచారాలకు చిహ్నంగా మతపరమైన ఆంక్షలను విధిస్తుంది. అలా పరదా చాటు ముస్లిం స్త్రీలు సమాజంలో మిగతా వర్గాల స్త్రీల కన్నా ఎక్కువగా మత ఆచారాలు, పురుషాధిపత్యం విధించిన ఆచారాలు, ఆంక్షల వల్ల అణచి వేతకు, నిర్బంధానికీ గురి కావలసి వచ్చింది. మహిళలను మతపరమైన కార్యక్రమాలకు అనుమతించినప్పటికీ, శతాబ్దాలుగా ఎక్కువగా నిర్బంధాన్ని, ఆంక్షలనూ ఎదుర్కొన్నారు.ముస్లిం మహిళల విద్య విషయంలో...మదరసాల్లో విద్యా భ్యాసం కేవలం మగవారికే అందుబాటులో ఉన్నా, పట్టణాలు, నగరాల్లో ప్రాముఖ్యత కలిగిన కుటుంబాల స్త్రీలకు ఇళ్ళు, ఆంతరంగిక ప్రదేశాల్లో విద్య నేర్పేవారు, మహిళలు మత గ్రంథాలను, వ్యవహారికంగా పనికి వచ్చే నైపుణ్యాలను పెద్దల నుంచి, ఒకరి నుంచి ఒకరూ నేర్చుకునే వారు. అలా పరదా ధరించే సంప్రదాయం మాటున... సమాజంలో స్వేచ్ఛగా తిరిగే అవకాశాలు మృగ్యమైన కాలంలో, ఇంటి బయటకు రాని సాంఘిక కట్టుబాట్ల ఆంక్షల నేపధ్యంలో ఉన్నత చదువులు చదివే సాహసం చేయడమే కాకుండా ప్రజా సంబంధాలు అధికంగా ఉండే రాజకీయాల్లోనూ ముందుకు సాగడం సామాన్యమైన విషయమేమీ కాదు. అలా విద్యా వేత్త కావడమే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్టంలో తొలి మహిళా మంత్రిగా చరిత్ర పుటల్లోకి ఎక్కారు మాసూమా బేగం. దేశంలో మంత్రి పదవిని



అధిష్టించిన తొలి ముస్లిం మహిళ కూడా ఆమెనే కావడం విశేషం. మాసూమా బేగం (అక్టోబరు 7, 1901 – మార్చి 2, 1990) సంఘ సేవకురాలు. సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్టంలో తొలి మహిళా మంత్రి. దేశంలో మంత్రి పదవిని అధిష్టిం చిన తొలి ముస్లిం మహిళ కూడా ఆమెనే. హైదరాబాదీ అయిన మాసూమా బేగం చిన్నప్పట్నుంచే సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. మసూమా బేగం 1901, అక్టోబరు 7 న హైదరాబాదులో విద్యావంతుల కుటుంబంలో జన్మించారు. ఆమెకు చిన్నతనం నుండి సంఘ సేవలో ఆసక్తి మెండుగా ఉండేది. మసూమా విద్యాభ్యాసం మహబూ బీయా బాలికల పాఠశాలలో జరిగింది. ఆమె 20 సంవత్సరాల వయసులో 1921లో తల్లి తయ్యబా బేగం మరణించడంతో, తల్లిచే స్థాపించబడిన "అంజుమన్ -ఏ - ఖవాతీన్" అనే జాతీయ మహిళా సంస్థకు అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు.1922లో ఆమె ఆక్స్‌ఫర్డులో విద్యను అభ్యసించి స్వదేశానికి తిరిగి వచ్చిన తమ కజిన్ హుసేన్ అలీఖాన్‌ను పెళ్ళి చేసు కున్నారు. అమె భర్త డాక్టర్ హుసేన్ ఆలీ ఖాన్ ఉస్మానియా విశ్వ విద్యాలయంలో ఆంగ్ల శాఖా ధిపతిగా పనిచేశారు. 1927లో హైదరా బాదులో ఏర్పడిన అఖిల భారత మహిళా సంస్థ యొక్క ఆంధ్ర శాఖ కార్యదర్శిగా తరువాత అధ్యక్షురాలిగా పనిచేశారు. తల్లి ద్వారా సరోజనీ నాయుడుతో పరిచయం కలిగిన పరిచయం చిరకాలం నిలిచి పోగా, ఆమె సాహచర్యంతో, 1928లో బొంబాయిలో తొలిసారిగా నిర్వహిం చిన అఖిల భారత మహిళా సదస్సులో ఆమె పాల్గొనడం జరిగింది. హైదరాబాద్ రాష్ట్రంలో 1952లో జరిగిన ఎన్నికల్లో శాలిబండ నియోజకవర్గం నుంచి పోటీ చేసి అసెంబ్లీలో అడుగు పెట్టారు. బూర్గుల రామకృష్ణారావు ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు డిప్యూటీ ఫ్లోర్ లీడర్‌గా పని చేశారు. ఆంధ్ర, హైదరాబాద్ రాష్ట్రాలు విలీనం తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1957లో జరిగిన తొలి ఎన్నికల్లో పత్తర్‌గట్టి నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. నీలం సంజీవరెడ్డి మంత్రివర్గంలో సాంఘిక సంక్షేమ శాఖా మంత్రిగా విధులు నిర్వర్తించారు. 1960 జనవరిలో రాష్ట్ర మలి ముఖ్య మంత్రి దామోదరం సంజీవ య్య ప్రభుత్వంలో మంత్రిగా చేరారు. 1962లో తిరిగి పత్తర్‌ఘట్టి నియోజకవర్గం నుండి పోటీచేసి స్వతంత్ర అభ్యర్థి సలావుద్దీన్ ఒవైసీ చేతిలో ఓటమి చవి చూశారు. ప్రపంచంలో ద్వేషం, అసూయ నిర్మూలించేందుకు ఐక్యరాజ్య సమితి ఏర్పాటు చేసిన సంఘంలో ఆమె సభ్యురాలుగా ఉన్నారు. మసూమా బేగం 1990, మార్చి 2 న హైదరాబాదులో మరణించారు.

# భారత కోకిల సరోజినీ దేవి

దేశం బానిసత్వ, నియంతృత్వ సంకెళ్ళ నుంచీ విముక్తి పొంది స్వతంత్ర్య స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలతో జీవించాలన్న మహత్తర ఆశయం ఉన్నవారు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయారు. అటువంటి వాటిలో పురుషులే కాక, ఏ రంగం లోనూ, తీసిపోరని నిరూపించిన వీరమహిళలు మన దేశంలో చాలా మంది పుట్టారు. అటువంటి వారిలో శ్రీమతి సరోజినీ నాయుడు కూడా ఒకరు.భారత కోకిలగా ప్రసిద్ధి చెందిన కవయిత్రి . సరోజినీ దేవి 1925డిసెంబరులో కానుపూరులో జరిగిన అఖిల భారత జాతీయ కాంగ్రెస్ మహాసభలకు తొలి మహిళా అధ్యక్షురాలు, స్వతంత్ర భారతదేశపు తొలి మహిళా గవర్నరు కూడా. బెంగాలీయుల ఆడపడుచు, తెలుగు వారి కోడలు.. సరోజినీ పన్నెండో ఏట మద్రాస్ యూనివర్సిటీ మెట్రిక్యులేషన్ పరీక్షలో ప్రథమురాలిగా నిలిచి పలువురి ప్రశంసలందుకుంది. 13సంవత్సరంలోనే ది లేడి ఆఫ్ ద లేక్ పేరున 1300 పంక్తుల కవితను ఆరు రోజుల్లో రాసింది. సరోజినీ దేవి చటోపాధ్యాయ హైదరాబాదులో శ్రీమతి సరోజినీ నాయుడు అఘోరనాథ్ ఛటోపాధ్యాయ, వరద సుందరీ దంపతులకు 1879 ఫిబ్రవరి 13న వారి ప్రథమ సంతానంగా ఒక బెంగాలీ బ్రాహ్మణ కుటుంబములో జన్మించింది. తండ్రి అఘోరనాథ్ చటోపాధ్యాయ తూర్పు బెంగాల్ కు చెందిన గొప్పవిద్యావేత్త, డా.ఆఫ్ సైన్స్ డిగ్రీని పొందిన మొదటి భారతీయుడు. నిజాం కాలేజీ స్థాపకుడు, శాస్త్రవేత్త, తత్వవేత్త. తల్లి భువనసుందరి దేవి ఒక కవయిత్రి. చిన్నతనం నుంచీ ఆమెకు ఇంగ్లీషు భాషమీద చాలా మక్కువ ఉండేది. ఇంగ్లీషు మాట్లాడాలని ఆమె ఎంతగానో ప్రయత్నిస్తూండేది. ఆ పట్టుదలా, ధ్యేయాలతోనే ఇంగ్లీషు భాషను ఎంతో శ్రద్ధగా అభ్యసించింది. సెయింట్ జార్జ్ గ్రామర్ స్కూల్ లో చదువుకుంది. పదకొండో సంవత్సరం వచ్చేసరికి ఆమె అనర్గళంగా ఇంగ్లీషు మాట్లాడి అందరినీ ఆశ్చర్య చకితుల్ని చేసింది. ఆ వయసులోనే ఇంగ్లీషులో రచనలు ఆరంభించింది. ఆమె పన్నెండవ ఏట మదరాసు విశ్వవిద్యాలయం మెట్రిక్యులేషన్ పూర్తి చేయగలిగిందంటే ఆమె చురుకైన తెలివితేటలూ, విద్య యందు ఆమెకు గల భక్తి భావం మనం అర్థం చేసుకోవచ్చు. సరోజినీ పదమూడవ యేట చాలా పెద్ద రచన రచించింది. దానిపేరు సరోవరరాణి. అది పదమూడు వందల పంక్తులతో నిండిన అతి చక్కని రచన. తాను చెప్పదలచుకున్న విషయము ఇతరుల హృదయాలకు హత్తుకుని ఆలోచింపజేసే విధంగా కమ్మని శైలిలో చిన్న తనం నాడే రచనలు ప్రారంభించిన ఆమెలోని ప్రత్యేకతలు గ్రహించిన నిజాం నవాబు ఆమె యందు గల అభిమానంతో ఆమెను విదేశాలకు పంపాలని నిర్ణయించుకుని, ఆమె వివిధ శాస్త్రాలలో పరిశోధన చేసేందుకు ప్రోత్సాహమిస్తూ ఆమెకు ప్రతి సంవత్సరం నాలుగువేల రెండు వందల రూపాయలు విద్యార్థి వేతనంగా ఇచ్చేందుకు కూడా అంగీక రించాడు. సరోజిని కవితలని చదివి, మెట్రిక్యులేషన్లో మొదటి స్థానాన్ని తెచ్చుకున్న ఆమె ప్రతిభని గుర్తించిన హైద్రాబాద్ నిజామ్ ప్రభువు విదేశాల్లో చదువుకి ఉపకార వేతనం ఇచ్చారు. కానీ అనారోగ్య కారణంగా రెండు సంవత్సరాలు విశ్రాంతి తీసుకోవలసి వచ్చింది. ఆ రెండు సంవత్సరాలు పుస్తక పఠనంలోనే గడిపి అపారమైన జ్ఞానాన్ని సముపార్జించారు.ఆ కాలంలోనే పదహారేళ్ళ వయసులో సరోజినీ పై చదువులకు లండన్ ప్రయాణమై వెళ్ళారు. లండన్లోనే ప్రముఖ కవులైన ఎడ్మండ్ గాస్, ఆర్థర్ సైమన్ల పరిచయం కలిగింది. ప్రథమ కవితా సంకలనం "గోల్డెన్ త్రెష్ హెూల్డ్"లో మూడు ప్రక్రియలూ



ఉన్నాయి. ఆ సంకలనం రూపొందడానికి ఆర్థర్ సైమన్ ముఖ్య కారకులు. ఆర్థర్ సైమన్ ప్రోత్సాహంతో మొదటి కవితా సంకలనం వెలువడింది. 1915 వ సంవత్సరం బొంబాయిలో జరిగిన కాంగ్రెస్ మహాసభ లకూ, 1916 లో జరిగిన లక్నో కాంగ్రెస్ సభలలో ఆమె పాల్గొనటం జరిగింది. అనాటి కాంగ్రెస్ భావాలు చాలా ఆదర్శంగా ఉండేవి. సరోజినీనాయుడు భారత దేశములో గల ముఖ్యమైన, నగర, పట్టణాలు తిరుగుతూ స్వాతంత్ర్యోద్యమ ఉపన్యాసాలిచ్చి, ప్రజలతో భాష విప్లవము వచ్చేందుకు కారకురాలయినది. సరోజినీ నాయుడు1930లో ఉప్పు సత్యాగ్రహంలో మహాత్మాగాంధీతో పాటు పాల్గొన్నది. ఆమె మద్రాసులో చదువుకున్నది. చదువు పూర్తయిన తర్వాత 19 సంవత్సరాల వయసులో ఆయనను కులాంతర వివాహము చేసుకున్నది. కులాంతర వివాహములకు సమాజము చాలా వ్యతిరేకముగా ఉన్న ఆ రోజుల్లో సరోజిని గోవిందరాజులు నాయుడును చట్టము ప్రకారము 1898 డిసెంబర్ 2న మద్రాసులో పెళ్ళి చేసుకున్నది. ఈ వివాహాన్ని కందుకూరి వీరేశలింగం పంతులు జరిపించారు. నాయుడు దంపతులకు నలుగురు పిల్లలు కలిగారు: జయసూర్య, పద్మజ, రణధీర, లీలామణి. ఆమె మొదటి1905లొ కవిత్వం గోల్డెన్ త్రెషోల్డ్ ఇంగ్లీషులో కవిత్వం రాసింది. నైటింగేల్ ఆఫ్ ఇండియాగా ప్రపంచపు ప్రఖ్యాత గడించింది. తర్వాత ది బర్డ్ ఆఫ్ టైం, ది బ్రోకెన్ వింగ్, పాలంక్వైన్ బేరర్స్ ఆమె కవితల్లో కొన్ని. జాన పద గేయాల్లో అత్యంత ప్రాముఖ్యమైన "పాలంకీన్ బియరర్స్" ఉంది. కవికోకిల కవితలలో గేయాలు, గీతాలు, పద్యాలు ఉన్నాయి. పురోగతినీ, స్వచ్ఛమైన స్వేచ్ఛా, స్వాతంత్ర్య జీవితాలను వాంఛించిన పురుష కవి రవీంద్రనాథ్ ఠాగూర్ మాదిరిగా స్త్రీయై ఉండి కూడా జాతి విమోచనానికి శాయశక్తులా అహోరాత్రులు కృషి చేసిన త్యాగ పూరిత కవయిత్రి శ్రీమతి సరోజినీనాయుడనటంలో యే మాత్రము సందేహం లేదు. 1908లో మూసీనదికి వరదలు సంభవించిన సమయంలో చేపట్టిన సేవాకార్యక్రమానికి బ్రిటీష్ ప్రభుత్వం "కైజార్ ఎ హిందూ" స్వర్ణ పతకాన్ని బహుకరించింది. భారతీయ ప్రతినిధిగా 1931 వ సంవత్సరంలో లండన్ రౌండ్ టేబిల్ కాన్ఫరెన్స్ కు వెళ్ళింది. క్విట్ ఇండియా ఉద్యమంలో 1942 లో బ్రిటిష్ ప్రభుత్వాన్నెదిరించి ఎన్నో రకాలుగా స్వాతంత్ర్య పోరాటం సాగించిందామె. అందుకు ఫలితంగా అరెస్టు చేయబడి, దాదాపు 1945 వరకు దుర్భర కారాగారవాస జీవితం నవ్వుతూ అనుభవించింది. తండ్రి మరణాంతరం రచించిన విషాద కవితలు ఈమెకు కైసర్–ఇ–హింద్' బంగారు పతాకాన్ని సాధించి పెట్టింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత దేశంలో అతిపెద్ద అప్పటి రాష్ట్రం ఉత్తరప్రదేశ్ కు గవర్నరుగా నియమించ బడింది. హైదరా బాదులో తాను నివసించిన ఇంటికి తన మొదట కవితా సంకలనం పేరునే స్వర్ణ ప్రాంగణంగా" ఎన్నుకొన్నది. ఆమె 1949 మార్చి 2న లక్నోలో మరణించినది. ఈమె జ్ఞాపకార్థం భారత ప్రభుత్వం 1964 ఫిబ్రవరి 13న ఆమె చిత్రంతో ఒక తపాలబిళ్ళను విడుదల చేసింది. ఆమెపై అభిమానంతో హైదరాబాదులో సికింద్రాబాద్ లో ఒక వీధికి సరోజినీ దేవి రోడ్డు' అని నామకరణం చేసారు. ఈమె పేరున హైదరాబాదులో సరోజినీ కంటి ఆసుపత్రి'ని కూడా స్థాపించారు. ఆమె విలువైన వస్తువులు ఇప్పటికీ సాలార్ జంగ్ మ్యూజియంలోను, జాతీయ పురావస్తు ప్రదర్శనశాల లోనూ భద్రంగా ఉన్నాయి.

## మెగా జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి







### టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** ఇబ్రహీం పట్నంలోని ఎం బి ఎన్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో స్థానిక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ టాస్క్ చే నిర్వహించబడిన మెగా జాబ్ మేళా యువతకు ఉద్యోగ అవకాశాలను అందించేందుకు గొప్ప వేదికగా నిలిచింది.అనిఈ సందర్భంగా టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నేటి యువతకు సరైన మార్గదర్శకత, నైపుణ్య అభివృద్ధి, ఉద్యోగ అవకాశాల కల్పన ద్వారా భవిష్యత్తును నిర్మించగలం,టాస్క్ యువతకు నైపుణ్యాలను అందిస్తూ, వారిని ఉపాధి అవకాశాలతో అనుసంధా నించేందుకు కృషి చేస్తోంది అని తెలియజేశారు ఈ మేళాలో 30 కంపెనీలు పాల్గొనగా, 4300 మంది హాజరయ్యారు,1760 అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని ఈ కార్యక్రమం యువతకు నూతన ఆత్మ విశ్వాసాన్ని కలిగించిందని,ఈ జాబ్ మేళాను విజయ వంతం చేసిన టాస్క్ ప్రతి నిధులకు,కంపెనీలకు,పాల్గొన్న అభ్యర్థులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ, యువతకు మరిన్ని అవకాశాలు అందించేందుకు టాస్క్ నిరంతరం కృషి చేస్తుందని ఈ సంధర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు నిరుద్యోగులు పాల్గొన్నారు.

## అగ్రకులాలకు ఒక న్యాయం బీసీలకు మరొక న్యాయమా



### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దయ్య యాదవ్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో బీసీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నకినమోని పెద్దయ్య యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై ప్రశ్నించే గొంతుక బిసి ఉద్యమాల పులిబిడ్డ తీన్మార్ మల్లన్నను కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడం అంటే కాంగ్రెస్ పార్టీలో ఉండే బీసీల అందరిని సస్పెండ్ చేసినట్లేనని అన్నారు.కాంగ్రెస్ పార్టీకి బీసీలు అంటే చిన్న చూపు చూస్తు అవమాన పరుస్తున్నారని పెద్దయ్య యాదవ్ అన్నారు. గతంలో రేవంత్ రెడ్డి పీసీసీ ప్రెసిడెంట్ గా ఉన్న సమయంలో, రేవంత్ రెడ్డిని కోమటిరెడ్డి వెంకటరెడ్డి. రాజగోపాల్ రెడ్డి.ఉత్తమ్ కుమార్ రెడ్డి. రేవంత్ రెడ్డి పైన తీవ్రమైన వ్యాఖ్యలు చేసినప్పటికీ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎటువంటి క్రమశిక్షణ చర్యలు చేపట్టలేదు అన్నారు. తీన్మార్ మల్లన్న ఒక బీసీ అయినందున పార్టీ నుండి సస్పెండ్ చేసి అవమానపరిచారని అగ్రకులాలకు ఒక న్యాయం బీసీలకు మరొక న్యాయమా అని పెద్దయ్య యాదవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తీన్మార్ మల్లన్న చేసిన కృషి ఎంతో వేల కట్టలేనిదని అన్నారు తీన్మార్ మల్లన్నను సస్పెండ్ చేయడం ద్వారా మల్లన్నకు ఎటువంటి నష్టం లేదని అది కాంగ్రెస్ పార్టీకే నష్టం చేకూరుతుందని, అని అన్నారు అధికారంలోకి రావడానికి ఆయన గొంతుకను వాడుకొని ఇవాళ పార్టీ నుండి సస్పెండ్ చేయడం అంటే కాంగ్రెస్కు పార్టీ కున్న చిత్తశుద్ధి విశ్వసనీయత తేటతెల్ల మైందన్నారు.రాహుల్ గాంధీ ఆదేశాలను దిక్కరించి తెలంగాణలో పరిపాలన చేస్తున్నారని పెద్దయ్య యాదవ్ మండిపడ్డారు. తీన్మార్ మల్లన్న గత కేసీఆర్ ప్రభుత్వా అవినీతిని అన్యాయాన్ని ఎత్తి చూపి ఎదిరించి ప్రజలకు వివరించి చెప్పి బిఆర్ఎస్ పార్టీని ఓడించాడని అదే తంతు భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి కూడా వర్తిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం చారకొండ మండల అధ్యక్షులు అంజయ్య గౌడ్. నాయకులు మధు కాంత్..నిరంజన్. వీరయ్య. శ్రీరాములు. రాము. లక్ష్మయ్య గౌడ్. తదితరులు పాల్గొన్నారు

# నేడే వనపర్తికి సీఎం రాక





### నలభై ఏళ్లకు సీఎం హోదాలో వనపర్తికి రానున్న రేవంత్ రెడ్డి

### ఒకప్పుడు వనపర్తిలోనే ఉన్నత విద్యాభ్యాసం పూర్తి

### నలభై ఏళ్ల కిందట చదువుకున్న మిత్రులు, గురువులను మరవని వ్యక్తిగా గుర్తింపు

### నేడు రూ. 721కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్న సీఎం.రేవంత్ రెడ్డి

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** నలభై ఏళ్ల కిందట చదువుకున్న వనపర్తిని మరింత అభివృద్ధి చేసేందుకు సీఎం. రేవంత్ ప్రత్యేక దృష్టి సారించారు.14నెలల్లోనే రూ. 1000 కోట్ల దాక నిధులు మంజూరు చేసి వనపర్తిపై తమ అభిమానాన్ని చాటుకున్నారు.వనపర్తి మున్సిపాలిటీ పుర వీధుల్లో విద్యనభ్యసించిన రేవంత్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా నేడు వనపర్తికి రానున్నారు.వనపర్తిలో చదువుకున్న విద్యార్థిగా ఈ ప్రాంతంపై ఎనలేని ఆప్యాయత, అభిమానం ఉన్న ఆయన వనపర్తికి సీఎం హోదాలో వస్తుండడంతో వనపర్తి జిల్లాలో ఆశలు భారీగా చిగురిస్తున్నాయి.1980 నుంచి 85 వరకు ఉన్నత విద్యను వనపర్తి ప్రభుత్వ బాలుర పాఠశాలలో చదువుకునేందుకు బోయ మశన్న నివాసంలో తన సోదరులతో కలిసి చదువుకునేవాడు. ఉన్నత విద్య అనంతరం ఇంటర్మీడియట్ విద్యను కూడా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతూ విద్యార్థి నాయకుడిగా పని చేశారు.ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వనపర్తి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారు.అనంతరం వనపర్తి పాలిటెక్నిక్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రేవంత్ రెడ్డి ప్రసంగిస్తారు. వనపర్తి జిల్లాకు తొలిసారిగా ముఖ్యమంత్రి హోదాలో రానున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది.బి

**వనపర్తిలో రేవంత్ రెడ్డికి ఉన్న అనుబంధం ...** వనపర్తిలో కొన్నాళ్లపాటే చదువుకున్నా ఇక్కడి అనుబంధాన్ని పిసిసి అధ్యక్షుడి హోదాలో ఎన్నికల సమయంలో వనపర్తికి వచ్చిన ప్రతిసారి సీఎం రేవంత్ రెడ్డి నెమరు వేసుకునే క్రమంలోనే ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. అలాంటిది ముఖ్యమంత్రి హోదాలో తన మిత్రులతో కలిసి సంభాషించేందుకు అలనాటి మధుర స్మృతులను జ్ఞప్తికి తెచ్చుకునేందుకు సీఎం హోదాలో స్నేహభావం విలువను చాటి చెప్పేందుకు తన మిత్రులతో రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సుమారు గంట నుంచి రెండు గంటల పాటు సమావేశం కానుండడం అధికారిక షెడ్యూల్ లో వెల్లడి కావడంతో రేవంత్ రెడ్డి చిన్ననాటి మిత్రులు తబ్బిబ్బి పోతున్నారు. అప్పట్లో చదువు చెప్పిన ఉపాధ్యాయుడు అయ్యలూరి రఘునాథ శర్మ ప్రస్తుతం పదవి విరమణ పొంది వనపర్తి వెంకటేశ్వర స్వామి ఆలయ ధర్మకర్తగా వ్యవహరిస్తున్నారు. ఆయన బోధనాస్ఫూర్తిని నెమరు వేసుకుంటూ ఆలయ నిర్వహణకు, అభివృద్ధికి చదువు చెప్పిన ఉపాధ్యాయుడిని మెప్పించేందుకు రూ. 1కోటి రూపాయలు ప్రభుత్వ నిధుల నుంచి ఇవ్వనున్నారు.తాను చదువుకున్న వనపర్తి బాలుర స్కూల్, కళాశాల అభ్యున్నతికి రూ. 60కోట్లు, రూ.257 కోట్లతో 500 పడకల ఆసుపత్రి, రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్, రూ. 22కోట్లతో ఐటి టవర్, రూ.81 కోట్లతో కోర్టు కాంప్లెక్స్, రూ.40 కోట్లతో వనపర్తి -పెద్దమందడి రహదారి,మరో రూ.40 కోట్లతో గ్రామీణ రోడ్ల అభివృద్ధి వారి కోట్లతో ఎస్టి ఆవాస ప్రాంతాల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడంతో పాటు 10329 మందికి రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రాష్ట్రంలోని ముస్లిం మహిళలకు కుట్టు మిషన్లను ఉచితంగా ఇచ్చేందుకు ఇక్కడే ప్రారంభించనున్నారు..మొత్తం రూ.721కోట్ల వ్యయంతో అభివృద్ధి పనులకు సీఎం.రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేయనున్నారు.నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి అధ్యక్షతన రుణమేల, జాబ్ మేళా కింద 37 కంపెనీలతో వెయ్యి మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నేడు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించి.. నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేయనున్నారు. అభివృద్ధి పనులకు శంకుస్థాపన అనంతరం పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించే భారీ బహిరంగ సభకు 50 నుంచి 60 వేల మందిని తరలించేందుకు ఎమ్మెల్యే మేఘారెడ్డి కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.బి

**భారీగా వెలసిన ఫ్లెక్సీలు, కటౌట్లు ...** బివనపర్తిలో చదువుకున్న విద్యార్థిగా సీఎం రేవంత్ రెడ్డి వనపర్తికి వస్తుండడంతో సీఎం ముఖచిత్రాల ఫ్లెక్సీలతో వనపర్తి నిండిపోయింది. ఏ ప్రాంతం చూసిన రేవంత్ రెడ్డి ముఖచిత్రాలతో సీఎం ఫోటోలతో నిండిపోవడంతో నేడు జరగనున్న సీఎం సభ పై భారీగా అంచనాలు పెరిగాయి. ఇప్పటివరకు వెల్లడించిన అభివృద్ధి కార్యక్రమాలే కాకుండా మరికొన్నింటిని సీఎం రేవంత్ రెడ్డి స్వతహాగా ప్రకటించే అవకాశాలు ఉన్నాయని ఆయన చిన్ననాటి స్నేహితులు సైతం పలు అభివృద్ధి పనులపై ప్రతిపాదనలకు ఆమోదం కోరే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. దీనికి తోడు ప్రస్తుతం కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్, కమ్యూనిస్ట్ పార్టీలలో ఉన్న చాలా మంది ద్వితీయ శ్రేణి నాయకులు సైతం రేవంత్ రెడ్డికి నేరుగా పేరుతో పిలిచి మాట్లాడే సాన్నిహిత్యం ఉండే మిత్రులు నేటికీ ఉన్నారు. రాజకీయంగా సిద్ధాంతాలు విభిన్నంగా ఉన్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి రాకపై రాజకీయ వర్గాల మిత్రులలోనూ ఆసక్తి, ఉత్కంఠ, ఆశలు రేపుతున్నాయి.

**సీఎం రాక సందర్భంగా భారీ బందోబస్తు ...** ముఖ్యమంత్రి వనపర్తి పర్యటన సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. 830 మంది పోలీసులు పటిష్ట బందోబస్తులో పాల్గొననున్నారు. బందోబస్తుకు సంబంధించి 3ఎస్పీలు, 3అడిషనల్ ఎస్పీలు,12మంది డీఎస్పీలు,25మంది సిఐలు, 68మంది ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులను బాధ్యులుగా నియమించారు.బందోబస్తులో ఎలాంటి లోపాలు తలెత్తకుండా చర్యలు చేపట్టారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాల పార్కింగ్ కోసం పాల కేంద్ర%శీ%, భగీరథ చౌరస్తా, పానగల్ రోడ్డు, డిపో రోడ్డు వద్ద ఖాళీ స్థలం వద్దు ఏర్పాట్లు చేశారు.ఎంపీ. మల్లు రవి,ఎమ్మెల్యేమేఘా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి , ఎస్పీ. గిరిధర్ రావుతో పాటు కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి ఉదయం హెలికాప్టర్‌లో వనపర్తికి చేరుకోని ముందుగా శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.అనంతరం మంజూరైన రూ. 721కోట్లకు సంబంధించిన పనులకు శంకుస్థాపనలు చేస్తారు.

**ముఖ్యమంత్రి పర్యటన ఇలా...**

ఉదయం: గం? 11:30 ని?లకు వనపర్తికి సీఎం రాక

ఉదయం: గం? 11:40 ని?లకు

శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం సందర్శన మరియు

దేవాలయ అభివృద్ధి పనులకు శిలాఫలకము ఆవిష్కరణ

మధ్యాహ్నం: గం? 12:00 ని?లకు ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలురు) మైదానం

**నందు-వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన ...**మధ్యాహ్నం: గం౹ఎ 02:35 ని?లకు కె.డి.ఆర్. పాలిటెక్నిక్ కళాశాల మైదానము నందు లబ్దిదారులకు వివిధ పథకముల పంపిణీఇందిరమ్మ మహిళా శక్తి రేవంతన్న కా భరోసా" పథకము ప్రారంభోత్సవము-రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా మైనారిటీ మహిళా లబ్దిదారులకు కుట్టుమిషన్ల పంపిణీబి

లోన్ మేళా ద్వారా లబ్దిదారులకు చెక్కుల పంపిణీ

జాబ్ మేళా ద్వారా నియామక పత్రముల అందజేత

స్టాల్స్ సందర్శన

మధ్యాహ్నం: గం౹ఎ 03:00 ని?లకు ప్రజా పాలన ప్రగతి బాట బహిరంగ సభ

సాయంత్రం: గం౹ఎ 04:35 నిలకు కార్యక్రమ ముగింపు

# కేంద్రం వాటా ఉంది

### ఉద్దెర గ్యారెంటీలతో అధికారంలోకి

### పథకాల అమలులో పూర్తిగా వైఫల్యం.

### కేంద్ర ప్రభుత్వ వాటా కూడా ఉందని గుర్తుంచుకోండి

### బిజెపి జిల్లా అధ్యక్షుడు డి నారాయణ

**అగ్నిధారన్యూస్ వనపర్తి వనపర్తి జిల్లా :** శనివారం బీజేపీ జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధికార ప్రతినిధి,జిల్లా మీడియా ఇంచార్జీ పెద్దిరాజు ఆద్వర్యంలో పాత్రికేయ సమావేశం నిర్వహించడం జరిగింది. పాత్రికేయ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బీజేపీ జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ అధికారం కొరకై అడ్డగోలు హామీలిచ్చి రాష్ట్ర ఖజానాను దివాలా తీయించారని కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ సహకారం లేకపోతే ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టలేదని తీవ్రంగా విమర్శించారు.తెలంగాణలో బిజెపి కలలో కూడా అధికారంలోకి రాదని ప్రణాళిక సంఘ ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి బీజేపీ పార్టీ పైన చేసిన విమర్శలకు అర్థం లేదని రెండు సీట్లతో ప్రారంభమైన బీజేపీ నేడు 20 రాష్ట్రాలలో అధికారంలో ఉందని గత పార్లమెంటు ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి ధీటుగా 8 మంది పార్లమెంటు సభ్యులు గెలిచారని ముఖ్యమంత్రి సొంత జిల్లాలో ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహించిన మల్కాజిగిరిలో కూడా బిజెపి గెలిచిందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ వచ్చిన మెజారిటీని బిజెపి పార్టీ తుడిచిపెట్టి 63 వేలకు పైగా ఓట్లు సాధించిందని తాజాగా జరిగిన శాసనమండలి ఎన్నికలలో 3 సిట్లు బిజెపి గెలుస్తుందని బిజెపి ఎక్కడుందని ప్రశ్నించిన చిన్నారెడ్డికి భవిష్యత్తులో బిజెపి ఎక్కడుందో తెలుస్తుందని తెలియజేశారు. రేపు వనపర్తి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభోత్సవం చేసే 721 కోట్లలో కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యం ఉందని శిలాఫలకాలు ప్రారంభోత్సవాలు చేయడం ముఖ్యం కాదని శిలాఫలకాలు ప్రారంభోత్సవాలు చేసిన 721 కోట్ల పనులు ఎంత సమయంలో పూర్తి చేస్తారో రేపు బహిరంగ సభ ముఖంగా వనపర్తి నియోజకవర్గ ప్రజలకు తెలియజేయాలని ప్రారంభోత్సవం చేసిన పనులు పూర్తి చేసే వినియోగంలోకి తీసుకువచ్చే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బిజెపి వెంటాడుతుందని హెచ్చరించారు. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్, మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పర్యటన భారీ నిధుల పేరిట కాంగ్రెస్ చేస్తున్న హంగామా ప్రజలు గమనిస్తున్నారని వనపర్తి నియోజకవర్గంలో ముఖ్యంగా వనపర్తి జిల్లా కేంద్రంలో అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల విస్తరణను పూర్తి చేసి డివైడర్లను నియమించాలని నిర్మించాలని రోడ్ల విస్తరణలో ఆస్తులు కోల్పోయిన బాధితులకు డబల్ బెడ్ రూమ్ పేరిట పేట ఇచ్చిన ఇళ్లల్లో కాలనీలకు కనీస సౌకర్యాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని రోడ్ల విస్తరణలో కోల్పోయిన బాధితులకు




నష్టపరిహారం ఇంకా పూర్తిగా అందజేయలేదని వనపర్తి పట్టణంలో ఎండాకాలం ప్రారంభానికి ముందే నీటి ఎద్దడి నెలకొందని వీటన్నిటి మీద వీటి పైన కూడా అధికార పార్టీ నాయకులు దృష్టి పెట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని లేనిపక్షంలో రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజా కోర్టులో కాంగ్రెస్ పార్టీకి పరాభవం తప్పదని హెచ్చరించారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇన్చార్జి పెద్దిరాజు పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ ఫెయిర్ తో విద్యార్థుల నైపుణ్యత వెలుగులోకి వస్తుంది

## టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** అమనగల్ పట్టణ కేంద్రంలోని అరబిందో హై స్కూల్ లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి విద్యార్థులు సొంతంగా తయారు చేసిన పలు సృజనాత్మక ప్రాజెక్టు వర్క్స్ ను పరిశీలించి,వాటి పనితీరు ఉపయోగాలను అడిగి తెలుసుకున్నారు,విద్యార్థులు సొంతంగా తయారు చేసిన ప్రాజెక్ట్స్ తనను ఎంతగానో ఆకట్టు కున్నాయని,ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థుల్లో సృజనాత్మకత నైపుణ్యం పెంపొందించడంతో కొత్త కొత్త ఆవిష్కరణలు జరుతు తాయని, పిల్లల్లో మనో వికాసానికి ఎంతగానో దోహదం చేస్తాయని,ఇంత మంచి కార్యక్రమానికి తనను ఆహ్వానించి నందుకు,అలాగే ఇలాంటి మరెన్నో కార్యక్రమాలతో విద్యార్థుల్ని ప్రోత్సహిస్తున్న అరబిందో స్కూల్ యాజమాన్యానికి ఈ సంధర్బంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో,సాయిరాం మెడికల్ పాపిశెట్టి రాము పాఠశాల కరెస్పాండంట్ సుధీర్ రెడ్డి, ట్రస్మా సభ్యులు అల్లాజీ, శ్రీరామ్, శివలింగం, మహమ్మద్, నిరంజన్, సుదర్శన్, శ్రీను, వెంకటేష్, సంజయ్, మరియు పాఠశాల బృందము భాస్కర్, నరేష్, నజీర్,హైమావతి, రాధా, సునీత,సౌజన్య, సౌమ్య, స్వప్న మొదలగు అధ్యాప కులతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఆర్జీవన్ లో 110 శాతం బొగ్గు ఉత్పత్తి

## వేసవి దృష్ట్యా నీటిని పొదుపుగా వాడుకోవాలి
## సింగరేణి ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్



**అగ్నిధార న్యూస్,(రామగుండం):** 2025-26 ఆర్థిక సంవత్సరం ఫిబ్రవరిలో సింగరేణి ఆర్.జి 1 ఏరియాలో 110 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు ఆర్ జీవన్ జీఎం డి.లలిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.3,84,800 బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 4,22,869 టన్నులు సాధించినట్లు వెల్లడించారు.ఈ ఆర్థిక సంవత్సరం ఫిబ్రవరి వరకు 44,92,400 ఉత్పత్తి లక్ష్యానికి గాను 42,21,765 టన్నులతో 94% శాతం ఉత్పత్తి సాధించామని,చైతన్యయాత్ర లో భాగంగా ఆర్ జీవన్ జిడికె 11 ఇంక్లైన్ లో ఉత్పత్తి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం కార్మికులకు దిశానిర్దేశం చేసినట్లు గుర్తు చేశారు.చైర్మన్ ఇచ్చిన స్ఫూర్తితోనే ఉత్పత్తి లక్ష్యాలను కార్మికులు అధిగమించినట్లు చెప్పారు.ఫిబ్రవరి 19న ఒక రోజు 2800 టన్నుల రోజు వారీ బొగ్గు ఉత్పత్తి లక్యానికి గాను రికార్డు స్థాయిలో 5600 టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి రికార్డ్ సృష్టించినట్లు జిఎం వెల్లడించారు.ఇదే స్ఫూర్తితో సి.ఎస్.పి లో ఒకరోజు 4 నుండి 5 రేకులను రవాణా చేశామని,రానున్న ఎండాకాలం దృష్ట్యా రామగుండం ఏరియాలోని సింగరేణి కాలనీలలో ఉద్యోగుల నివాసాలకు తాగు నీటి సమస్య తలెత్తే అవకాశాలు ఉన్నందున ఉద్యోగులు సహకరించి నీటిని పొదుపుగా వాడుకోవాలని జిఎం కోరారు.ప్రత్యామ్నాయ మార్గం కోసం మూసివేసిన మేడిపల్లి ఉపరితల గని క్వారీలో స్టోర్ అయిన నీటిని కాలనీలకు సరఫరా చేసేందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.సామాజిక భాద్యత,స్వయం ఉపాధి కల్పనలో భాగంగా నిరుద్యోగ యువకులకు జీవనోపాధి కల్పించేందుకు స్థానిక తిలక్ నగర్ లో స్కిల్ డెవలప్ సెంటర్ లో (ఆర్ డి ఎస్ డి ఈ) రీజినల్ డైరెక్టరేట్ ఆఫ్ స్కిల్ డెవలఫ్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ ద్వారా ఆర్క్అండ్ గ్యాస్ వెల్డింగ్ నెల రోజుల శిక్షణ పొందిన 30 అభ్యర్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశామని,విద్యతో పాటు వృత్తి శిక్షణలో కూడా నేర్చుకున్న వారికి జీవితంలో ఇది ఎంతగానో తోడ్పాటు అందిస్తుందన్నారు.ఈ సర్టిఫికెట్స్ పొందిన అభ్యర్థులు పలు పరిశ్రమ గాని ఎక్కడైనా సొంతంగా యూనిట్స్ నెలకొల్పుకొని జీవనోపాది పొందే అవకాశం ఉందని జిఎం తెలిపారు.జి.డి.కే ఓసి 5 ల్యాండ్ ఇష్యూస్ లలో సహకరిస్తున్న పరిసర గ్రామాల రైతులకు జిఎం కృతజ్ఞతలు తెలిపారు. వారి భూములకు సంబందించిన చెల్లింపులను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లామని,త్వరలో పరిష్కారం అవుతాయని ధీమా వ్యక్తం చేశారు.రామగుండం ఏరియాలోని నిరుద్యోగ యువకులు ఉద్యోగ అవకాశాలు లేదా ట్రైనింగ్ కోసం ఆసక్తిగల వారు జివిటిసి లో సంప్రదించాలని జిఎం సూచించారు.ఆర్.జి 1 ఏరియాలో ఇప్పటి వరకు 1837 మంది ఉద్యోగులకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయ్యారని,1556 మందికి కారుణ్య ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందించామని,141 మందికి 25 లక్షల చొప్పున లంసమ్ అమౌంట్ తీసుకున్నారని,14 మందికి ఎం.ఎం.సి ద్వారా నెలకు రూ.26 వేల చొప్పున ఇచ్చామని,ఇప్పటి వరకు ఆర్.జి-1 ఏరియాలో మొత్తం 1711 మందికి లబ్ది చేకూరినట్లు లలిత్ కుమార్ వివరించారు.

# యుపిఎస్ దుర్గయ్య పల్లె పాఠశాల ఉపాధ్యాయునికి ప్రథమ బహుమతి



**అగ్నిధార న్యూస్,( రామగుండం):** విశ్వ హిందీ దివస్ సందర్భంగా ఎన్ టి పి సి వారు నిర్వహించిన హిందీ కావ్య రచన, కథల రచన, వ్యాసరచన పోటీలలో యుపిఎస్ దుర్గయ్య పల్లి ఎన్ టి పి సి పాఠశాలకు చెందిన డాక్టర్ ఎస్.కె సాదిక్ పాషాకి ప్రథమ బహుమతి లభించింది. మార్చి 1వ తేదీన ఎన్టిపిసి వారు నిర్వహించిన విశ్వ హిందీ దివస్ కార్యక్రమానికి హాజరైన హిందీ మానవ వనరుల విభాగ అధ్యక్షులు అయిన విజోయ్ సిక్దర్ చేతుల మీదుగా బహుమతి పురస్కారం అందుకున్నారు. ఈ కార్యక్రమానికి విశేష అతిథిగా విచ్చేసిన ప్రణాళిక నిర్వహణ అధికారి చందన్ కుమార్ సామంత్ మాట్లాడుతూ హిందీ భాష ప్రపంచంలో రెండవ భాషగా వాడుకలోకి వచ్చిందని అంతర్జాతీయ భాషగా ఎదుగుతుందని ఐక్యరాజ్యసమితి భాషగా అడుగులు వేస్తోందని ఈ సందర్భంగా వారు తెలిపినారు డాక్టర్ సాదిక్ పాషాకి వ్యాసరచన పోటీలో ప్రథమ బహుమతి రావడం పట్ల పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జయరాజ్ హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం వారిని అభినందించారు.

# కాశింనగర్ ఎత్తిపోతల పథకం మంజూరు

## 6 గ్రామాలు, 13 గిరిజన తాండాలలో 4 వేల ఎకరాలకు సాగు నీరు
## సీఎం రేవంత్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి లకు ధన్యవాదాలు
## రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** వనపర్తి అసెంబ్లీ నియోజకవర్గంలోని ఆరు గ్రామాలు, 13 గిరిజన తాండాల్లోని దాదాపు నాలుగు వేల ఎకరాలకు సాగు నీరు అందించే కాశీంనగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందని ఈ మేరకు శనివారం ప్రభుత్వం మెమో నంబర్ 1712/ ప్రాజెక్ట్స్ - II/ A2/ 2025, తేదీ 1-3-2025 ద్వారా జారీ చేసిందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ శ్రీ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా జీవో కాఫీ నీ పత్రికలకు విడుదల చేశారుఆదివారం సర్వే పనులకు ముఖ్యమంత్రి శ్రీ ఏ రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేయనున్నారని చిన్నారెడ్డి తెలిపారు.ఈ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద కాశిం నగర్, జయన్న తిరుమలాపురం, మున్ననూరు, అప్పాయిపల్లి, దత్తయిపల్లి, అంజనగిరి గ్రామాలతోపాటు మరో 13 గిరిజన తాండాలకు నాలుగు వేల ఎకరాలకు సాగు నీరు అందించే లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు ఇచ్చిందని చిన్నారెడ్డి పేర్కొన్నారు.కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ సహా ఇతర ప్రతిపాదిత నీటి వనరులకు ఈ ప్రాంతం ఎత్తుగా ఉండటం వల్ల కాశిం నగర్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేశారని చిన్నారెడ్డి తెలిపారు.ఎన్నో ఏళ్లుగా చివరి ఆయకట్టుకు సాగు నీరు రాక ఇబ్బందులు పడుతున్న రైతులకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం శు భవార్త చెప్పిందని చిన్నారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.కాశిం నగర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఇరిగేషన్ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డిలకు చిన్నారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.ఆదివారం వనపర్తిలో జరుగనున్న ముఖ్యమంత్రి బహిరంగ సభకు రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని చిన్నారెడ్డి కోరారు.

# రాజ్యాంగ పరిరక్షణ సదస్సును విజయవంతం చేయండి

## తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్నలి



**అగ్నిధార న్యూస్,( రామగుండం):** ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మార్చి 2న గోదావరిఖని ప్రెస్ క్లబ్లో జరిగే రాజ్యాంగ పరిరక్షణ సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ పాలకులు పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తూ ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కుతూ భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో ఉన్నారని ఆరోపించారు భారత రాజ్యాంగం ప్రమాదంలో ఉందని, రాజ్యాంగ విలువలను ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు మేధావులు, బుద్ధి జీవులు, విద్యావంతులు, విద్యార్థులు యువకులు, కార్మికులు కర్షకులు అందరూ ఏకమై రాజ్యాంగ రక్షణకు కంకణ బద్దులు కావలసిన అవసరం ఉందన్నారు. కాబట్టి ప్రజా సంఘాలు, కుల సంఘాలు, వామపక్షాల కార్యచరణ వేదిక ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కావున అధిక సంఖ్యలో ప్రజా సంఘాల నాయకులు వామపక్ష సంఘాల నాయకులు కుల సంఘాల నాయకులు మహిళలు మేధావులు బుద్ధి జీవులు విద్యార్థులు యువకులు కార్మికులు కర్షకులు రైతులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

# కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించండి.

## సింగరేణి సి అండ్ ఎండి కి వినతి పత్రాన్ని ఇచ్చిన గుర్తింపు సంఘం ఏఐటీయుసి నాయకులు.




**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల పెండింగ్ లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గుర్తింపు సంఘం ఏఐటీయుసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ల ఆధ్వర్యంలో సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అక్బర్ అలీ , అధ్యక్షులు బుర్ర తిరుపతి , సహాయ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్ లు సింగరేణి సి అండ్ ఎండి కి ఇచ్చిన వినతి పత్రం లో పేర్కొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ కోల్ ఇండియా లాగా హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని, హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించే వరకు జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలు చెల్లించాలనీ, కాంట్రాక్టు కార్మికులకు మరియు వారి కుటుంబ సభ్యులకు వైద్య సౌకర్యం కల్పించాలని, మైన్స్ యాక్ట్ ప్రకారం ప్రతి కాంట్రాక్టు కార్మికునికి పండుగ సెలవులు, లీవులు, సిక్కులు ఇవ్వాలని, నాగాల పేరిట కార్మికుల వద్ద నుంచి కాంట్రాక్టర్లు వసూలు చేస్తున్న పెనాల్టీ సిస్టం వెంటనే రద్దు చేయాలని, ఓపెన్ కాస్ట్ లలో పనిచేసే డ్రైవర్లను వోల్వో ఆపరేటర్లుగా గుర్తించి హై స్కిల్డ్ వేతనాలు చెల్లించాలని వారు అన్నారు. సింగరేణి కార్మికులకు చెల్లించే విధంగా అలవెన్సుల ను కాంట్రాక్ట్ కార్మికులకు చెల్లించాలని, ఓవర్ టైం అలవెన్స్ మరియు ఆదివారం డ్యూటీ చేస్తే అదనంగా వేతనం చెల్లించాలని, ఓపెన్ కాస్ట్ లలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, కొందరు కాంట్రాక్టర్లు టెండర్లో ఉన్న కార్మికుల కంటే అదనంగా కార్మికులను తీసుకొని వారి వద్ద నుండి డబ్బులను వసూలు చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న పనిని బట్టి సేమి స్కిల్డ్, స్కిల్డ్ మరియు హైస్కిల్డ్ వేతనాలు చెల్లించాలని కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని వారు పేర్కొన్నారు, చైర్మన్ గారు సానుకూలంగా స్పందించారని వారు తెలియజేశారు.

# స్వయం ఉపాధి శిక్షణ ద్వారా మేలు



## - అమ్మ సంస్థ అధ్యక్షులు అంకరి కుమార్

**అగ్నిధారన్యూస్ మంథని :** స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాల ద్వారా నిరుపేద కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అంకరి కుమార్ అన్నారు శనివారం మంథని పట్టణంలోని సీయోను ప్రార్థన మందిరంలో అమ్మ స్వచ్ఛంద సంస్థ, షాలెం మినిస్ట్రీస్, సేవా భారత్ స్వచ్ఛంద సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్ఫ్, ఫినైల్, సోఫెయిల్, వాసెలిన్, పెయిన్ బామ్ తయారు చేసి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అమ్మ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అంకరి కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నిరుపేద కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు, రోజు వారీ జీవితంలో ఖర్చులు తగ్గించుకోవడానికి, చిన్న వ్యాపారం చేస్తూ ఆదాయం పెంచుకోడానికి ఈ వస్తువుల తయారీ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఇవ్వడానికి సేవా భారత్ సంస్థ ప్రతినిధులు ప్రదీప్, యాదిద్య పాల్గొన్నారు.

# దోకూరి ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలి

## తలకొండపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** నేడు అనగా 2-3-2025 ఆదివారం నాడు ఉదయం 10:00 గంటలకు తలకొండపల్లి మండల కేంద్రంలో తలకొండపల్లి ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి అన్నా అంటే నేను న్నానంటూ నిరంతరం ప్రజాసేవలో మమేకమై పేద బడుగు బలహీనవర్గాల ప్రజలకు ఎన్నో విధాలుగా సేవలు అందిస్తున్నటువంటి మన ప్రియతమ నాయకుడు తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి జన్మదిన సందర్భంగా రేపు తలకొండపల్లి మండల కేంద్రంలో జన్మదిన వేడుకలు నిర్వహించడం జరుగుతుంది కావున మండల ప్రజాప్ర తినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన కాంగ్రెస్ , ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు అభిమానులు మీడియా మిత్రులు ప్రజలు ప్రతి ఒక్కరు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలి.

# సౌత్ జోన్ జాతీయస్థాయి పోటీలకు కల్వకుర్తి క్రీడాకారుడు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామానికి చెందిన నరేందర్ షూటింగ్ బాల్ క్రీడలో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు షూటింగ్ బాల్ నాగర్ కర్నూల్ జిల్లా అసోసియేషన్ కార్యదర్శి రాఘవేందర్ వెల్లడించారు. ఈ సందర్భంగా రాఘవేందర్ మాట్లాడుతూ, ఈనెల 1, 2, 3 తేదీలలో నల్గొండలో జరిగేటటువంటి సౌత్ జోన్ షూటింగ్ బాల్ టోర్నీలో పాల్గొన బోతున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు నరేందర్ ను అభినందించారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



## ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం హర్యానాయక్ తండా గ్రామపంచాయతీ కి చెందిన ఇస్లావత్ బిచ్యగత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. విషయం స్థానిక బి ఆర్ ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ వారి ఆత్మకు శాంతి చేకూరాలని మృతుని కుటుంబానికి 3000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో, కొర్ర క్రిష్ణ నాయక్ , సురేష్ , రాములు,దసరాతం ,గోపాల్ వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు.

## ఖని లో కేంద్ర బడ్జెట్ పై వర్కుషాప్



**అగ్నిధార న్యూస్,(రామగుండం):** గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ 2025-26 అవగాహన,ప్రభావం అనే అంశంపై వర్కుషాప్ నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ అర్థశాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.సంపత్ మాట్లాడుతూ 2047 నాటికి వికసిత భారత్ సాధన దృష్ట్యా వ్యవసాయం,చిన్న కుటీర పరిశ్రమలు,పెట్టుబడులు, ఎగుమతుల అనే నాలుగు అంశాలపై ప్రధానంగా బడ్జెట్ లో దృష్టి సారించారని పేర్కొన్నారు.విత్త లోటును తగ్గించుకొని మౌలిక సదుపాయాల కల్పన,పరిశోధన,అభివృద్ధిపై పెట్టుబడులు పెడితే భారత్ త్వరలోనే మూడవ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల,మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అధ్యాపకులు ఆర్.గోపాలకృష్ణ,డాక్టర్ ఏ.లక్ష్మీనారాయణ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓఝా,అర్థ శాస్త్ర విభాగాదిపతి బి.తిరుపతి,ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ సవిత,సుబ్బారావు,డాక్టర్ ఆంజనేయులు,డాక్టర్ శారదా,శ్రీదేవి,కిరణ్మయి,అజయ్,రామకృష్ణ పాల్గొన్నారు.

## క్యాటగిరి వేతనాలు అమలు చేయాలి



### క్యాంటీన్ వర్కర్స్ ను పర్చేస్ నుంచి సివిల్ డిపార్ట్మెంట్ కు మార్చాలి.

### ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ డిమాండ్.

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం) :** సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 2%ఉ%2ఏ ఇంక్లైన్ లలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల ను ఇబ్బందులకు గురి చేయవద్దని, వారికి క్యాటగిరి వేతనాలు అమలు చేయాలని, పర్చేస్ నుంచి సివిల్ డిపార్ట్మెంట్ కు మార్చాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. శనివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన క్యాంటీన్ వర్కర్స్ సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడుతూ సింగరేణి జిడికె 2వ ఇంక్లైన్ మరియు 2ఏ ఇంక్లైన్ క్యాంటీన్ లలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులను గత 20 రోజులుగా మస్టర్లు తక్కువగా ఉన్నాయని యాజమాన్యం వారిని పక్కకు పెట్టడం సరైంది కాదని ఆయన ఆరోపించారు. చాలీచాలని జీతంతో తమ కుటుంబాలను పోషించుకుంటున్న క్యాంటీన్ వర్కర్స్ ను పర్చేస్ డిపార్ట్మెంట్ నుంచి సివిల్ డిపార్ట్మెంట్ కు మార్చకుండా ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదని, వారిని వెంటనే పర్చేస్ డిపార్ట్మెంట్ నుంచి సివిల్ డిపార్ట్మెంట్ కు మార్చాలని అదేవిధంగా క్యాటగిరి వేతనాలు అమలు చేయాలని, వారిని క్యాంటీన్ లలో కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు, లేనిచో ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటియుసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆర్జీ వన్ అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ తో పాటు క్యాంటీన్ వర్కర్స్ పాల్గొన్నారు.

## ఏఐటియుసి లో చేరిన జిడికె వన్ సి.హెచ్.పి ఉద్యోగులు.



### కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించిన నాయకులు.

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె వన్ సి.హెచ్.పి లో పని చేస్తున్న ఉద్యోగులైన ఎలక్ట్రికల్ సూపర్ వైజర్ రాజేశ్వర్ రావు, సీనియర్ ఎలక్ట్రీషియన్ రాజశేఖర్ లు గుర్తింపు సంఘం ఏఐటియుసి లో శనివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన కార్యక్రమంలో చేరారు. వీరికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ , బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు ఏఐటియుసి కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. కార్మికుల హక్కుల సాధన కోసం, సంస్థ పరిరక్షణ కోసం పాటుపడుతున్న ఏఐటియుసి విధానాలకు ఆకర్షితులై చేరడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఏఐటియుసి డిపార్ట్మెంట్ కార్యదర్శి బండి మల్లేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటియుసి డిపార్ట్మెంట్ సహాయ కార్యదర్శి బి.సమ్మయ్య తో పాటు బ్రాంచి నాయకులు మాదన మహేష్, రంగు శ్రీను, ఎస్ వెంకట్ రెడ్డి, బోగ సతీష్ బాబు, గండి ప్రసాద్, సోహేల్, చెప్యాల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ లక్ష్యాలు.. పంచాయతీలు నెరవేర్చాలి...





### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.

### 100శాతంఇందిరమ్మ ఇండ్లు గ్రౌండ్ అయ్యేలా చూడాలి.

### మార్చ్ 31 లోపు ఎల్ఆర్ఎస్ చెల్లిస్తే 25శాతం రాయితీ పొందవచ్చు.

### మార్చి 10 నుంచి 15 వరకు గ్రామాల్లో ప్లాస్టిక్ లేకుండా శుభ్రం చేయాలి.

### పంచాయతీ శాఖ పైజిల్లా కలెక్టర్ సమీక్ష.

**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, మార్చి-01:**గ్రామాలలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను నెరవేర్చేలా అధికారులు పని చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం పంచాయతీ శాఖ పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీక్ష నిర్వహించారు. ఎల్ఆర్ఎస్, పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా ,లేబర్ టర్న్ అవుట్ ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పై కలెక్టర్ అధికారులతో సమీక్షించి పలు సూచనలు చేశారు.

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ..జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన 685 నూతన మరుగుదొడ్ల పనులకు సంబంధించి నిధులు వచ్చాయని, పంచాయతీ కార్యదర్శులు మార్చి 6లోగా సదర నిధులను వినియోగించుకొని చెల్లింపులు క్లియర్ చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో 1930 మంది క్రమబద్ధీకరణ లేని స్థలాల్లో ఇండ్లను నిర్మించుకున్నారని, మార్చి 31 లోపు క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుములో 25 శాతం రాయితీ లభిస్తుందని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు, మండల పంచాయతీ అధికారులు డివిజనల్ పంచాయతీ అధికారులు లబ్ధిదారులను మోటివేట్ చేస్తూ పేమెంట్ అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మార్చి 10 నుంచి 15 వరకు గ్రామ పంచాయతీలలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ లో భాగంగా ప్లాస్టిక్, చెత్త ఉండకుండా శుభ్రం చేయాలని, పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని అన్నారు. గ్రామాలలో ఎక్కడ త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని 13 గ్రామీణ మండలాల్లో ఎంపిక చేసిన గ్రామాలలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు 100% గ్రౌండ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం. కాళిందిని, ఈఈ హౌసింగ్ రాజేశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని పట్టించుకోరా..



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం మార్చి 1. :** ఎస్ పి చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ప్రభుత్వ భూమిని పట్టించుకోండంటూ జిల్లా జాయింట్ కలెక్టర్ సభవత్ మోతిలాల్ నాయక్ కు వినతి పత్రం ఇచ్చిన బహుజన్ సమాజ్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్.అనంతరం ముల్కల్ల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ...మంచిర్యాల జిల్లా, మందమర్రి మం డలంలో గల భూమి సర్వే నంబర్ 364 విస్తీర్ణంఎకరం 30 గుంటలు రికార్డులలో ప్రభుత్వ భూమిగా ఉంది.అట్టి ప్రభుత్వ భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారి వెంచర్ వేసి, ప్లాట్లుగా చేసి,అదే వెంచర్లో కొన్ని సంవత్సరాల క్రితం ఫామ్ హౌస్ నిర్మించినట్టు సమాచారం.విచారణ జరిపి అట్టి ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకొని, వాటిలోని నిర్మాణాలను తొలగించాలని, ప్రభుత్వ భూమిని కాపాడాలని, బహుజన్ సమాజ్ పార్టీ కోరిందన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో.. బహుజన సమాజ్ పార్టీ జిల్లా నాయకులు వేముల వీరేందర్, దాగామ శ్రీనివాస్, కుమ్మరి కృష్ణ, చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవాణి హై స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు




**అగ్నిధారన్యూస్ 8 ఇంక్లైన్ కాలనీ :** స్థానిక శ్రీవాణి ఉన్నత పాఠశాలలోశనివారం రోజున జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజ్ఞాన శాస్త్రవేత్త సర్ సివి రామన్ జన్మదిన పురస్కరించుకొని విద్యార్థుల తమ తమ విజ్ఞానాన్ని ప్రదర్శించే అరుదైన అవకాశాన్ని పొందారు, ఈ సందర్భంగా విద్యార్థులు వర్కింగ్ మోడల్స్ రూపంలో తమ ప్రతిభను కనబరిచారు , విద్యార్థులు సాంకేతిక పర్యావరణం, పరిరక్షణ, సౌర శక్తివినియోగం, వాకింగ్ క్లీనర్, చేపల పెంపకం, విటమిన్ ,ఎ బి, సి, శరీర నిర్మాణ శాస్త్రం, రసాయన పర్యాయమాలు, వంటి విభిన అంశాలు ప్రదర్శించారు, విద్యార్థులు సైన్స్ పట్ల ఇష్టాన్ని పెంపొందించుకోవాలని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎగ్జిక్యూట్ కమిటీ మెంబర్ కుమార్, కరస్పాండెంట్ లక్ష్మణ్ కుమార్, ప్రిన్సిపల్ మానస, ఇంచార్జ్ ఎస్ అశోక్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు సాయి ప్రసన్న, ఈ శైలజ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మార్చి 15లోపు లక్ష్యాలను పూర్తి చేయాలి

### ఎన్.పి.ఏ ను 1శాతం లోపు తగ్గించేందుకు ప్రణాళికా.

### వి-హబ్ ద్వారా శిక్షణకు 100 మహిళలను ఎంపిక చేయాలి.

### విద్యార్థులకు నాణ్యమైన ఏకరూప దుస్తులు అందించేందుకు చర్యలు.

### డి.పి.ఎం.లు, ఏపీ.ఎంలతో సమావేశం

**అగ్నిధారన్యూస్,పెద్దపల్లి, మార్చి -01 :**జిల్లాలో ఉన్న మహిళా సంఘాల పనితీరు మెరుగుపరిచేందుకు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్వశక్తి మహిళా సంఘాల పై సంబంధిత అధికారులతో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపెల్లి జిల్లాలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి బ్యాంక్ లింకేజ్ నిర్దేశించుకున్న లక్ష్యంలో ఇప్పటి వరకు 90శాతం మేర రుణాలు పంపిణీ పూర్తి చేయడం జరిగిందని, పెండింగ్ 10 శాతం బ్యాంకు లింకేజీ రుణాల పంపిణీ మార్చి 15 వరకు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.పెద్దపల్లి జిల్లాలో ఉన్న 1.34శాతం ఎన్.పి.ఏ లను తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్.పి.ఏ లు అధికంగా ఉన్న సీసీ లు ప్రత్యేక శ్రద్ధ వహించి నెల రోజులలో వాటిని 1శాతం లోపు తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. స్త్రీ నిధి రుణాల రికవరీ 72శాతం నుంచి 80 శాతం పెంచడం పై అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద గ్రౌండ్ చేసిన యూనిట్లు లాభదాయకంగా నడిచేలా వారికి అవసరమైన సహాయ సహకారాలు అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద పెట్రోల్ బంక్, గ్యాస్




ఏజెన్సీ , డైరీ ఇటువంటి పెద్ద పెద్ద యూనిట్ల స్థాపనకు చర్యలు చేపట్టాలని అన్నారు. వీ- హబ్ ద్వారా శిక్షణ అందించేందుకు వీలుగా జిల్లాలో వందమంది మహిళలను సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు . ముత్తరం మండలంలోని మిర్చి యూనిట్ ఏర్పాటుకు మహిళా సంఘాల ద్వారా 7.5 లక్షల రూపాయల డిపాజిట్ చెల్లించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ కోసం క్లాత్ వారం రోజులలో జిల్లాకు చేరుకుంటుందని, విద్యార్థుల కొలతలు సరిగ్గా తీసుకొని నాణ్యతతో కూడిన యూనిఫాం విద్యార్థులకు అందేలా మహిళా సంఘాల ద్వారా కుట్టు పని జరగాలని అన్నారు . ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు మంథని మండలంలోని సిరిపురం, శ్రీరాంపూర్ మండల కేంద్రంలో మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, అడిషనల్ డి ఆర్ డి ఓ రవికుమార్, సంబంధిత అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పి.డి.ఎస్.యు. జనరల్ బాడీ సమావేశం

**వెయ్యి కోట్లు కేటాయించాలి.**
**-పి.డి.ఎస్.యు.రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు.**
**-కె.యు.లో పి.డి.ఎస్.యు. నిర్మాణ జనరల్ బాడీ సమావేశం.**

**అగ్నిధారన్యూస్ హనుమకొండ :** రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల నిర్వహణ అభివృద్ధికి, నాణ్యమైన పరిశోధనలకు ఒక్కొక్క యూనివర్సిటీకి రాష్ట్ర బడ్జెట్ లో 1000 కోట్ల రూపాయల చొప్పున నిధులు కేటాయించాలని, విద్యారంగానికి బడ్జెట్లో 30శాతం నిధులతో పాటు విద్యా శాఖ మంత్రిని నియమించాలని పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

శనివారం కాకతీయ విశ్వవిద్యాలయం గెస్ట్ హౌస్ లో పి.డి.ఎస్.యు. కేయూ నిర్మాణ జనరల్ బాడీ సమావేశం బాల కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా బి.నరసింహారావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశ్వవిద్యాలయాల అభివృద్ధికి సరిపడ నిధులు కేటాయించడంలో నిర్లక్ష్యం వహిస్తు న్నాయి. ఫలితంగా యూనివర్సిటీలు పూర్తిగా సంక్షోభంలో కూరుకు పోతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో 2012 సంవత్సరం నుండి నేటి వరకు విశ్వవిద్యాలయాల్లో బోధన, బోధనేతర పోస్టులు రెగ్యులర్ ప్రతిపాదికన భర్తీ చేయకపోవడంతో అరకొర చదువులతో విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరం కావాల్సి వస్తుందన్నారు.కేంద్రంలో మోడీ ప్రభుత్వం యుజిసి నూతనముసాయిదా–2025 పేరిట వివిధ రాష్ట్రాల్లోని విశ్వవిద్యాలయాల మనుగడను, స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే చర్యలకు ఒడిగడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోనిఎస్సీ ,ఎస్టీ, బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్స్ లో మాదిరిగా అడ్మిషన్ పొందిన యూనివర్సిటీ విద్యార్థులందరికీ ఉచిత మెస్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు అలవాల నరేష్ పాల్గొని ప్రసంగించారు.అనంతరం పి.డి.ఎస్.యు. కాకతీయ యూనివర్సిటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా బి.బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా వి.కావ్య, ఉపాధ్యక్షులుగా గణేష్ ,వంశీ, సహాయ కార్యదర్శిగా యాదగిరి, నాగరాజు, శ్రీ చందన, కోశాధికారిగా సంగీత, సభ్యులుగా లోకేష్, ఫనింద్ర, శ్రీకాంత్, సాధన ,శ్రీజ, సాత్విక, ఉమేష్ సౌమ్య, మౌనిక, చారి, స్వాతి, శివకుమార్, రాహుల్, పెరియార్, భాను, హరికృష్ణ, మల్లేష్, పృధ్వీరాజ్,అక్షయ్ లను ఎన్నుకోవడం జరిగింది.



# ఉచిత కుట్టు శిక్షణ పొందిన రెండు వేల మంది మహిళలకు సర్టిఫికేట్స్ ప్రధానోత్సవం

హైదరాబాద్

ఉచిత కుట్టు శిక్షణ పొందిన రెండు వేల మంది మహిళలకు సర్టిఫికేట్స్ ప్రధానోత్సవలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్.. మంత్రి పొన్నం ప్రభాకర్ హజరయ్యారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మదర్ ఎడ్యుకేషన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ద్వారా సంధ్య రెడ్డి 200 మంది తో ప్రారంభమై రెండు లక్షల పైగా శిక్షణ ఇచ్చారువారికి అభినందనలు. స్కూల్ యూనిఫాం లకు సంబంధించి ప్రభుత్వం ఒక పాలసి తీసుకుంది మహిళా సంఘాల ద్వారా స్కూల్ యూనిఫాం కుట్టడానికి ఇవ్వడం జరిగింది. గతంలో ప్రైవేట్ వ్యక్తులకు ఉండేది ఉపాధి కల్పించడం కోసమే మహిళలకు ఇవ్వడం జరిగింది. ఇక్కడ శిక్షణ తీసుకున్న వారు మహిళా సంఘాల ద్వారా ఉపాధి కల్పించుకోవాలి కోటి మంది మహిళలకు కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా మహిళలు ప్రభుత్వం ఉపాధి కల్పిస్తుంది. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తుంది. మహిళా సంఘాల ద్వారా 600 ఆర్టీసీ బస్సులు కొనుగోలు చేస్తుంది అదనంగా వెయ్యి బస్సులు ఆర్టీసీ కొనుగోలు చేస్తుంది. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తుంది. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్, రెండు లక్షల రైతు రుణమాఫీ, సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ తదితర వాటిని అమలు చేస్తున్నాం. ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు అందిస్తున్నాం. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం. పస్త మైనార్టీ సంక్షేమ ద్వారా మైనార్టీలకు కుట్టు మిషన్లు ప్రభుత్వం అందిస్తుంది. రాబోయే కాలంలో అన్ని వర్గాలకు కమిషన్ల ఇచ్చేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే మల్రెడ్డి రంగా రెడ్డి ఏఐసీసీ సెక్రటరీ సంపత్ కుమార్, టీజీఎల్ ఎల్ఎల్ సి, ఛైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, ఇతర నేతలు పాల్గొన్నారు.






# గిరిజన తండాల అభివృద్ధికీ నిధులు మంజూరు

**10.07 కోట్లు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం.**
**నిధుల మంజూరుకి ప్రత్యేక కృషి చేసిన శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి**

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా :**సహకరించిన ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ సీతక్కకి, ఇంచార్జ్ మంత్రి దామోదర రాజనర్సింహ కి, జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావుకి, నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు శ్రీ డాక్టర్ మల్లురవికి కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యేవనపర్తి నియోజకవర్గంలోని గిరిజన తండాల అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందనిఈ క్రమంలో గిరిజన తండాలకు రవాణా సౌకర్యాలను మెరుగుపరిచేందుకు 28.67 కోట్ల నిధులు మంజూరు చేస్తూ జీవోలు జారీ చేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు దీంతో ఏళ్ల తరబడి సరైన రవాణా సౌకర్యాలకు నోచుకుని గిరిజన తండాలన్నింటికీ రోడ్డు రవాణా సౌకర్యాన్ని మెరుగుపరుచుకోవచ్చునని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గతంలో ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పాటు చేసిన రోడ్లే ఇప్పటికి గిరిజన తండాలో ఉన్నాయని.నేడు మళ్ళీ ఇందిరమ్మ రాజ్యంలోనే గిరిజన తండాల రోడ్ల కు మహార్దశ వచ్చిందన్నారుతండాలలోని గిరిజన సామూహిక భవనాల పటిష్టత, పాఠశాలల పటిష్టత, పంచాయతీ భవనాల ప్రహరీ గోడలు కొన్ని లాంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుకోవచ్చునని ఎమ్మెల్యే తెలిపారు ఈ నిధుల మంజూరికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# నోబెల్ విద్యార్థుల ప్రతిభ




**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి:** పోటీ ఏదైనా నోబెల్ స్కూల్ విద్యార్థుల విజయం ఖాయం ఈనాడు జిల్లా స్థాయి ప్రతిభ పాటవాల పోటీలో నోబెల్ హై స్కూల్ విద్యార్థుల ప్రభంజనం ... శనివారం పెద్దపల్లి లో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో 50 మంది పాల్గొన్నారు.. నోబెల్ స్కూల్ విద్యార్థులకు 2 ప్రథమ బహుమతులు 1 ద్వితీయ బహుమతి గెలుపొందారు ..క్విజ్ లో ఎం.అంజనీ కుమార్ స్పీచ్ లో.కే తేజస్విని నీ ప్రథమ బహుమతి డ్రాయింగ్ లో సాయి రీత్విక కు ద్వితీయ బహుమతి గెలుపొందారు. ఈ కార్యక్రమం లో షబానా బేగం, సంయుక్త ,టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాళేశ్వరంలో 200 కి.మి. సొరంగం తవిన వారు..

**పదేళ్లలో ఎస్ఎస్‌బిసిలో 20 కి.మి.లు టన్నెల్ ఎందుకు తవ్వలేదు.**
**గత పదేళ్లలో ఎస్ఎల్‌బిసి పూర్తి చేసి ఉంటే ఇప్పుడు ఈ ఘటన జరిగేది కాదేమో.**
**హరీష్ రావును ప్రశ్నించిన మంత్రి జూపల్లి కృష్ణారావు.**

నాగర్‌కర్నూల్

ఎస్ఎల్‌బిసి ప్రమాదంలో చిక్కుకుపోయిన వారిని వెలికి తీసేందుకు టన్నెల్ బోరింగ్ మిషన్‌ను కట్టింగ్ చేస్తున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. మనుషులు ఆనవాళ్లు ఉన్నచోట తవ్వకాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. 5–8 మీటర్ల మట్టి దిబ్బ కింద నలుగురి ఆనవాళ్లు స్కానింగ్‌లో కనిపించాయని.. మరో నలుగురు టన్నెల్ బోరింగ్ మిషన్ కింద ఉన్నట్లు తెలుస్తోందని స్పష్టం చేశారు. సహాయక చర్యల్లో మొత్తం 11 విభాగాల వాళ్లు పని చేస్తున్నారని పేర్కొన్నారు.పనులు వేగంగా జరగటం లేదని విమర్శిస్తున్నకొందరికి లోపల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో తెలియదని ఆయన మండిపడ్డారు. కాళేశ్వరంలో 200 కి.మి. సొరంగం తవ్వామని అంటున్న హరీశ్ రావు.. పదేళ్లలో ఎస్ఎస్‌బిసిలో 20 కి.మి.లు టన్నెల్ ఎందుకు తవ్వలేదు అని ప్రశ్నించారు. గత పదేళ్లలో ఎస్ఎల్‌బిసి పూర్తి చేసి ఉంటే ఇప్పుడు ఈ ఘటన జరిగేది కాదేమో అని ఆయన అన్నారు. గల్లంతైన వారి ఆచూకీ మరికొద్ది గంటల్లోనే లభించే అవకాశం ఉందని తెలిపారు.

## కమిషనర్ సీరియస్ వార్నింగ్

హైదరాబాద్

సివిల్ తగాదాలు సెటిల్ మెంట్లకు పాల్పడితే ఉపేక్షించం.కానిస్టేబుల్ నుంచి ఏసీపీ వరకు అందరిపై నిఘా,నెలలో ఏసీపీ ఐదుగురు ఇన్‌స్పెక్టర్‌లపై క్రమశిక్షణ చర్యలు. హైదరాబాద్ సిటీ పోలీస్ స్టేషన్‌లలో సివిల్ పంచాయతీలు చేసినా కాసుల కోసం కేసులను పక్కదారిపట్టించి సెటిల్‌మెంట్లకు పాల్పడినా సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటానని సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ హెచ్చరించినట్లు తెలిసింది. కమిషనరేట్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ స్థాయి నుంచి ఏసీపీల వరకు ప్రతి అధికారి పై ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు. ఇటీవల విధి నిర్వహణలో నిర్లక్ష్యం, అవినీతి ఆరోపణలు ఎదుర్కొడమే కాకుండా మహిళా పోలీసులపట్ల అసభ్యంగా మాట్లాడిన బోరబండ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎస్‌హెచ్‌వో డీఐ,లపై బదిలీ వేటు వేశారు. ఒకరిని ట్రాఫిక్ విభాగానికి మరొకరిని మరో పోలీస్ స్టేషన్ డీఐగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి.ఓ శ్రీధర్, సిడిపిఓ శ్రీమతి పాల్గొన్నారు.

## అత్యుత్తమ మహిళా సాధికారత విధానాన్ని రూపొందించాలి

హైదరాబాద్

అంతర్జాతీయ మహిళా దినోత్సవ నిర్వహణపై మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ భేటికి మహిళా కమిషన్ చైర్పర్సన్ నేరెళ్ల శారద, మహిళా కార్పొరేషన్ చైర్ పర్సన్ బంద్రు శోభారాణి, తెలంగాణ సాంస్కృతిక సారధి చైర్పర్సన్ వెన్నెల, తెలంగాణ సంగీత నాటక అకాడమీ చైర్పర్సన్ అలేఖ్య పుంజాల తదితరులు హజరయ్యారు. పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, సెర్ప్ సీఈఓ దివ్య దేవరాజన్, పంచాయతీరాజ్ డైరెక్టర్ సృజన, స్పెషల్ కమిషనర్ బీ షఫీ ఉల్లా, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనితా రామచంద్రన్, డైరెక్టర్ కాంతి వెస్లీ పాల్గొన్నారు. మహిళా దినోత్సవ వేడుకల నిర్వహణ, మహిళా సాధికారత కోసం కొత్తగా తీసుకోబోయే కార్యక్రమాలపై చర్చ జరిగింది. పలు రాష్ట్రాల్లో మహిళా సంక్షేమం కోసం చేపట్టిన చర్యలను అధ్యయనం చేసేందుకు ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దేశంలోనే అత్యుత్తమ మహిళా సాధికారత విధానాన్ని

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com